

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## వ్యవసాయ రంగంలో అభివృద్ధికి సిడ్బి కృషి




**నెల్లూరు అర్బన్, నవంబర్ 8, ప్రభాతవార్త** విభజిత నెల్లూరు జిల్లా జిడిపి కేవలం వ్యవసాయం ద్వారా మాత్రమే పెరిగే అవకాశం ఉన్నందున, వ్యవసాయ రంగంలో అభివృద్ధికి సిడ్బి కృషి చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ కోరారు. శుక్రవారం నగరంలోని ప్రైవేట్ హోటల్లో ఎంఎస్ఎంఇ క్లస్టర్ అవుట్ రీచ్ ప్రోగ్రామ్‌ను **(సిడ్బి)** స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏర్పాటుచేసిన మూడు క్లస్టర్లు ఆశాజనక పురోగతిలో లేనందున, వాటి ఉత్పత్తిని పెంచే విధంగా, ఆర్థిక వృద్ధికి సిడ్బి ఇతోధికంగా తోడ్పడాలన్నారు. సిడ్బి స్కీమ్ లో ఉన్న వారందరికీ ఆర్థిక సహాయం అందించడం, మెరుగైన మార్కెట్ వ్యూహాలను గుర్తించడం, తద్వారా వారి అవకాశాలను పెంచాలన్నారు. అదేవిధంగా జిల్లాలో బత్తాయి మామిడి తదితర పంటలు పెద్ద ఎత్తున సాగు చేస్తున్నారని వారికి స్థానిక మార్కెట్ కాకుండా పెద్ద ఎత్తున విదేశాలకి ఎగుమతి చేసే విధంగా చూడాలన్నారు. అలాగే బత్తాయి, మామిడి ప్రాసెసింగ్ యూనిట్లు స్థాపించే ఔత్సాహిక వ్యాపారవేత్తలకు సాంకేతిక సహకారం అందించాలన్నారు. అదేవిధంగా డిఆర్డిఎ ద్వారా మహిళా సంఘాలు తయారు చేస్తున్న పలు రకాల ఉత్పత్తులకు ఈ కామర్స్ ద్వారా ఆన్లైన్ అమ్మకాలు చేసుకునేందుకు ప్రోత్సహించాలన్నారు. ఈ సమావేశంలో సిడ్బి ప్రతినిధి సురేష్, డి ఐ సి ఎడి శ్రీనివాస్, యం ఎస్ యం ఇ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌ని కలిసిన చంద్రశేఖర్ రెడ్డి



**నెల్లూరు కార్పొరేషన్, నవంబర్ 08, ప్రభాతవార్త:** నెల్లూరు నగరంలో సమస్యలపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ సూర్య తేజను కలిసారు. నగరంలోని జాఫర్ సాహెబ్ కెనాల్ సర్వేపల్లి కెనాల్ రివిట్మెంట్ వాల్ ఎత్తు తక్కువగా ఉండటం వల్ల ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని అక్కడ కూడా ఎత్తు పెంచడం కానీ లేదా ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం గానీ చేయాలని కోరారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో 100 కోట్లతో జాఫర్ సాహెబ్ కెనాల్ పాటు సర్వేపల్లి కాలువ వాకింగ్ ట్రాక్‌ను గ్రీనరీ కోసం నిధులు వెచ్చించారని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా బంకులు ఏర్పాటు చేస్తున్నారని వాటి వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. హైవే వైపు నుండి చిల్డ్రన్స్ పార్క్ రోడ్డు పూర్తిగా గుంతలమయం అయిందని వాటి వల్ల ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయని భారీ వాహనాలు ఆ రోడ్డుపై ప్రవేశం లేకుండా అదుపు చేయాలని కోరారు. డివిజన్లో వారీగా అనేక సమస్యలపై కమిషనర్‌కు మెమొరాండం అందించారు. కౌన్సిల్ లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్‌కు అవకాశం కల్పించాలని కమిషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలియుల అహ్మద్. కార్పొరేటర్లు ఊటుకూరు నాగార్జున రాఘవరావు, కరిముల్లా, కామాక్షి దేవి, విజయలక్ష్మి, అంజా ఉసేని సిద్ధిక్, నేతాజీ సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## పన్ను వసూళ్లను వేగవంతం చేయండి :మంత్రి నారాయణ

### 7000 పైగా అనధికారిక కుళాయి కనెక్షన్లు
### ప్రభుత్వ స్థలంలో ఇల్లు నిర్మించుకునే వారికి అవగాహన కల్పించాలి






**నెల్లూరు కార్పొరేషన్, నవంబర్ 8, ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో ఆస్తి పన్నులు, కుళాయి పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అధికారులు ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం నెల్లూరు నగర పాలక సంస్థ కమాండ్ కంట్రోల్ సెంటర్లో కమిషనర్ సూర్యతేజ కలిసి మంత్రి నారాయణ పలు అంశాల పూ మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ నగరపాలక సంస్థ ఆదాయాన్ని పెంచేందుకు రెవెన్యూ వసూళ్ల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. తద్వారా నగరంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఆస్తి పన్నులు, కుళాయి పన్నుల మొండి బకాయిల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. రూరల్, సిటీ పరిధిలో గుంతల రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా అన్ని గుంతలను త్వరగా మరమ్మతులు పూర్తి చేయాలని ఆదేశించారు. నగరంలో అనధికారికంగా 7000 కి పైగా కొళాయి కనెక్షన్ల ఉన్నాయని, వీటి పై చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ స్థలాల్లో ఆక్రమిత స్థలాల్లో ఇళ్లను నిర్మించుకునే లబ్దిదారులకు అవగాహన కల్పించి వారి నుంచి కూడా కుళాయి పన్నులు వసూలు చేయాలని సూచించారు. అనంతరం నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనుల పై మంత్రి నారాయణ అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషన్ వై.ఓ నందన్, డిప్యూటీ కమిషనర్, చెన్నుడు మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు రామ్మోహన్, జానీ తదితరులు పాల్గొన్నారు.

## అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పైపులైన్ పనులను పరిశీలించిన ఏఈ నాయబ్ రసూల్



**కందుకూరు, నవంబర్ 8, ప్రభాతవార్త** అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పైప్‌లైన్ పనులను ఆర్‌డబ్ల్యూఎస్ అండ్ సిబ్బంది శుక్రవారం పరిశీలించారు. కందుకూరు మండలం మాచవరం ఎస్టీ కాలనీ నందు నూతనంగా ఏర్పాటు చేయుచున్న అండర్‌గ్రౌండ్ పైపులైన్ పనులను మండల ఏఈ షేక్ నాయబ్ రసూల్, ఆర్‌డబ్ల్యూఎస్ అండ్ ఎస్ మండల రిసోర్సు కోఆర్డినేటర్ ఎం.రమణయ్యలు పరిశీలించారు.

## కృష్ణాపురంలో ఆర్వోప్లాంట్ తిరిగి ప్రారంభం




**ఉలవపాడు, నవంబర్ 8, ప్రభాతవార్త** గత కొన్ని రోజులుగా మూసిఉన్న ఆర్వో ప్లాంట్ కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చొరవతో శుక్రవారం తిరిగి అధికారులతో ప్రారంభింపచేశారు. ప్లాంట్ మూసివేయడం వలన గ్రామస్తులు తాగునీటికి అనేక ఇబ్బందులు పడ్డారు. గ్రామస్తుల నీటి కష్టాలను తెలుసుకున్న ఎమ్మెల్యే ఆర్వో ప్లాంట్ తిరిగి ప్రారంభించేలా చర్యలు చేపట్టారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాణితో భేటీ అయిన ఆదాల



**నెల్లూరు రూరల్, నవంబర్ 8, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డితో నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు ఆదాల ప్రభాకర్ రెడ్డి మర్యాదపూర్వకంగా శుక్రవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇరువురు అగ్రనాయకులు జిల్లాలో జరుగుతున్న అనేక అంశాలపైన, జిల్లాలో పార్టీని మరింతగా బలోపేతం దిశగా చర్యలు చేపట్టే అంశాలపైన సుదీర్ఘంగా చర్చించారు. అదేవిధంగా పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎప్పటికప్పుడు భరోసాగా ఉండేందుకు అవసరమైన కార్యక్రమాలు చేపట్టాలని నాయకులు ఈ భేటీలో చర్చించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మన రెడ్డి కోట రెడ్డి, జడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి రైల్వే బోర్డు సభ్యులు స్వర్ణ వెంకయ్య, ఏపీ స్టేట్ ఎస్సీ కమిషన్ మాజీ సభ్యులు బద్దిపూడి రవీంద్ర, మాజీ ఏఎంసీ చైర్మన్ యేసునాయుడు, ఏపీ స్టేట్ మాజీ ఎంఎస్ఎంఈ డైరెక్టర్ పాశం శ్రీనివాస్, జిల్లా వైసీపీ యూత్ అధ్యక్షులు మంగళపూడి శ్రీకాంత్ రెడ్డి, షేక్ హంషిద్ అలీ, షేక్ మొయిద్దీన్, పార్టీ నాయకులు కొండేటి నరసింహారావు, మహిళా నాయకురాలు కల్లూరు లక్ష్మీరెడ్డి, శ్రీఆదిత్య, నవీన్ తదితరులు ఉన్నారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, నవంబర్ 8 ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి గురువారం 5,900క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో68.535 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 400, ఎన్ఎఫ్‌సికి 700, పెన్నా డెల్టాకు 2150 కండలేరు వరద కాలువకు 2600 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 99. 27 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## ప్రశాంతంగా సాగునీటి సలహా బోర్డు సమావేశం





**నెల్లూరు అర్బన్, నవంబర్ 8, ప్రభాతవార్త** జిల్లాలో ఉన్న సాగునీటి కాలువలను బాగు చేయించి పూర్తిస్థాయిలో వినియోగం లోకి తీసుకువస్తామని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు .స్థానిక కలెక్టరేట్లో శుక్రవారం జరిగిన సాగునీటి సలహా బోర్డు సమావేశంలో మంత్రి నారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాలువలకు మరమ్మత్తులు, డిసిల్టేషన్ చేయించాలని సమావేశంలో పలువురు రైతు నాయకులు కోరారని అన్నారు. రైతాంగం ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకుని కాలువలు అన్ని బాగు చేస్తామని మంత్రి పేర్కొన్నారు. గత ఐదు సంవత్సరాలలో ఒక్క కాలువలో కూడా పూడిక తీయలేదని, బిల్లులు మాత్రం చేసుకున్నారని మంత్రి అన్నారు. కాలువలు బాగుచేత పనులకు మరమ్మత్తుల కోసం టెండర్లు ఈనెల 18 కి పూర్తవుతాయని తరువాత పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. రైతు సంఘాల నాయకులు, అధికారులు కాలువల పనులు సక్రమంగా జరిగే విధంగా చూడాలన్నారు. రాష్ట్ర ఖజానా పరిస్థితి ఇప్పుడిప్పుడే మెరుగుపడుతుందని, ముఖ్యమంత్రితో చర్చించి నిధులు తీసుకొస్తామన్నారు. ఆక్రమణకు గురైన కాలువలను ఆక్రమణ తొలగించి వెడల్పు చేస్తామన్నారు. ఆపరేషన్ బుడమేరు ప్రారంభించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని ఇరిగేషన్ మున్సిపల్ రెవిన్యూ అధికారులతో ఈ ఆపరేషన్ కార్యక్రమాలు చేపడతామన్నారు. ఆక్రమణ తొలగింపు పై స్పెషల్ డ్రైవ్ కూడా చేస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇటీవల జరిగిన సమీక్షలో కాలువల పనులు చేపట్టిన తరువాత డ్రోన్స్ ద్వారా వీడియో తీయించాలని ఆదేశాలు ఇచ్చారన్నారు. ఆ మేరకు జిల్లాలో చేపట్టిన కాలువలు బాగుచేత పనులను వీడియో తీయించాలని కలెక్టర్‌కు మంత్రి సూచించారు. జిల్లాలో ఉన్న ప్రజా ప్రతినిధులు అందరూ కలిసి ప్రతి ఎకరాకు నీరు అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. సోమశిల హై లెవెల్ కెనాల్ పై దృష్టి పెడతామన్నారు. కావలి, ఉదయగిరి కాలువలపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుని రైతాంగానికి నీరు అందే విధంగా చూస్తామన్నారు. ఒక్క చుక్క సాగునీరు వృధా కాకుండా రైతులు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తో నీటిని వినియోగించుకోవాలన్నారు. ప్రస్తుతం సోమశిల లో 69 టీఎంసీలు, కండలేరులో 50 టీఎంసీలు నీరు అందుబాటులో ఉందని, సోమశిల ద్వారా 5 లక్షల 51 వేల ఎకరాలు, కండలేరు ద్వారా 2.26 లక్షల ఎకరాలు మొత్తం 7.77 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని మంత్రి పేర్కొన్నారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ మాట్లాడుతూ సోమశిల, కండలేరు జలాశయాల్లో నీరు సమృద్ధిగా ఉందని, రైతు నాయకులు, ప్రజా ప్రతినిధులు కోరిన ప్రకారం పంట కాలువల్లో పూడిక తీయించి చివరి ఆయకట్టు వరకు సాగునీరు చేరే విధంగా కృషి చేస్తామన్నారు. ఇప్పటికే నారు మల్లకు నీటినీ కాలువలకు విడుదల చేశామన్నారు. త్వరలో జరిగే సాగు నీటి సంఘాల ఎన్నికలు పటిష్ఠంగా నిర్వహించడానికి అన్ని చర్యలు తీసు కుంటున్నామన్నారు. నీటి పంపిణీ, వినియోగానికి, రైతు సంఘాలతో చర్చించడానికి సమావేశం నిర్వహించామన్నారు.

**నీటి నిర్వహణలో జాగ్రత్తలు పాటిస్తే ఒక టీఎంసీ నీటితో 16 వేల ఎకరాలు పండించవచ్చు :** సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి జిల్లా నీటి సాగునీటి సలహా బోర్డు సమావేశంలో పాల్గొన్న సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రాజెక్టుల్లో నీరు సమృద్ధిగా ఉన్నప్పటికీ నీటిని పొదుపుగా వాడుకోవాలన్నారు. గతంలో సాగునీటి నిర్వహణలో జాగ్రత్తలు పాటించి ఒక టీఎంసీ నీటితో 16 వేల ఎకరాల్లో పంట పండించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఇరిగేషన్ శాఖలోని లస్కర్లకు పెండింగ్ లో ఉన్న జీతభత్యాలు చెల్లించాలన్నారు. పంట కాలువలు రైతన్నల ఆస్తి అని, వాటిని అన్యాక్రాంతం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఇరిగేషన్ అధికారులే కాకుండా రెవిన్యూ, వ్యవసాయ తదితర శాఖల అధికారులు కూడా కాలువల బాధ్యతలు నిర్వహించే విధంగా చూడాలన్నారు.

**పంట కాలువల ద్వారా నీటిని పరుగెత్తించాలి :** కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి జిల్లా నీటి సాగునీటి సలహా బోర్డు సమావేశంలో పాల్గొన్న కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ కావలి నియోజకవర్గం నాన్ డెల్టా ప్రాంతమని, పూర్తిగా సోమశిల జలాల మీద ఆధారపడిన ప్రాంతమన్నారు. ప్రాజెక్టుల ద్వారా సాగునీరు విడుదల చేసినప్పటికీ, పూడిక తీసిన పంట కాలువల ద్వారా సక్రమంగా నీరు పారి, చివరి ఆయకట్టు పొలాలు నీటితో తడిసినప్పుడే సార్థకత చేకూరుతుందన్నారు.

**పెన్నా నది పొర్లు కట్టలు పటిష్టం చేయాలి :** కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి జిల్లా నీటి సాగునీటి సలహా బోర్డు సమావేశంలో పాల్గొన్న కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ఇరిగేషన్ విషయంలో గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలను పునరావృతం కాకుండా చూడాలన్నారు. కనిగిరి రిజర్వాయర్ కట్టలు బలహీనంగా ఉన్నాయని, రిజర్వాయర్ గేట్లు కూడా మరమ్మతులు చేయవలసిన అవసరం ఉందన్నారు. పంట కాలువల్లో తక్షణమే పూడిక తీయించి రైతు సోదరులను ఆదుకోవాలన్నారు. కాంట్రాక్టర్ల పనితీరుపై నిరంతర పరిశీలన ఉంచాలన్నారు.

**సాగునీటి చెరువులను ఆధునికరించాలి :** సూళ్లూరుపేట శాసనసభ్యులు నెలవల విజయశ్రీ జిల్లా నీటి సాగునీటి సలహా బోర్డు సమావేశంలో పాల్గొన్న సూళ్లూరుపేట శాసనసభ్యులు నెలవల విజయశ్రీ మాట్లాడుతూ బి పి ఎస్ సప్లై ఛానల్ ద్వారా 15 చెరువులను నీటితో నింపాలన్నారు. సాగునీటి చెరువులను ఆధునీకరణ చేయాలని కోరారు.

**ఆయకట్టు చివరి రైతుకు నీరు చేరాలి :** వెంకటగిరి శాసనసభ్యులు కె. రామకృష్ణ జిల్లా నీటి సాగునీటి సలహా బోర్డు సమావేశంలో పాల్గొన్న వెంకటగిరి శాసనసభ్యులు రామకృష్ణ మాట్లాడుతూ ఆయకట్టు చివరి రైతుకు మీరు చేరాలంటే ఖచ్చితంగా పంట కాలువల్లో తీయాలన్నారు.

**స్వర్ణముఖికి 3 టీఎంసీల నీరు వదలాలి :** శాసనమండలి సభ్యులు బల్లి కళ్యాణ్ చక్రవర్తి జిల్లా నీటి సాగునీటి సలహా బోర్డు సమావేశంలో పాల్గొన్న శాసనమండలి సభ్యులు బల్లి కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ గతంలో కొందరి నిర్లక్ష్యం వల్ల నీరు వృధా అయిందన్నారు. సాగు, త్రాగునీటి అవసరాలు తీరేందుకు నీటి పొదుపు ముఖ్యమన్నారు. గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి పరిసర ప్రాంతాల ప్రజల అవసరాలకు స్వర్ణముఖికి 3 టీఎంసీల నీరు విడుదల చేయాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, ఇరిగేషన్ ఎస్ ఈ లు దేశ నాయక్ , వెంకట రమణారెడ్డి, ఇతర అధికారులు, పలువురు రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా ప్రారంభమైన కార్తీక మాస లక్ష దీపోత్సవం

### గణపతి పూజ, గోపూజ నిర్వహించిన వేమిరెడ్డి దంపతులు







**నెల్లూరు రూరల్, నవంబర్ 8, ప్రభాతవార్త** జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగే కార్తీక మాస లక్ష దీపోత్సవం వైభవంగా ప్రారంభమైంది. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సహకారంతో వి.పి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగరంలోని విఆర్‌సి మైదానంలో నిర్వహిస్తున్న కార్తీక మాస లక్ష దీపోత్సవ కార్యక్రమం శుక్రవారం ఉదయం శివ నామస్మరణల మధ్య గణపతి పూజతో ప్రారంభించారు. ముందుగా మైదానానికి వచ్చిన వేమిరెడ్డి దంపతులకు, వేమిరెడ్డి కోటారెడ్డికి కార్తీక మాస లక్ష దీపోత్సవ కమిటీ సభ్యులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన వేదికపై గణపతి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పాల్గొని పూజ నిర్వహించి ఆశీసులు అందుకున్నారు. అనంతరం స్ఫటిక లింగానికి మహన్యాస పూర్వక శత రుద్రాభిషేకం చేశారు. శ్రీ త్రయంబకేశ్వర్ జ్యోతిర్లింగం, అయోధ్య రామ మందిరం నమూనా ఆలయాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న భక్తులను ఈ కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నామన్నారు. భక్తులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేశామని వివరించారు. గత 8 ఏళ్లుగా కార్తీక మాస లక్ష దీపోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వర్షానికి ఇబ్బంది పడకుండా భారీ షెడ్లు నిర్మించామని వివరించారు. ఈ మూడు రోజులు దీపాలు వెలిగించి భగవంతుడి ఆశీర్వాదాలు పొందాలని ఆకాంక్షించారు. శుక్రవారం సాయంత్రం బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు గారి ప్రవచనం, ఆకాశ దీపం, లక్ష దీపోత్సవ కార్యక్రమం, మహా శివునికి విశేష భస్మాభిషేకం, విశేష హారతులు ఉంటాయని వివరించారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ. మా వి.పి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్తీక మాస లక్ష దీపోత్సవానికి వస్తున్న భక్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు. 9, 10 తేదీల్లో అత్యంత వైభవంగా కార్తీక మాస లక్ష దీపోత్సవం జరుగుతుందన్నారు. ప్రతి సంవత్సరం విష్ణువు, శివుడికి సంబంధించి ఒక్కొక్క ఆలయ నమూనాలను ఏర్పాటు చేస్తున్నామని, ఈ సంవత్సరం నాసిక్‌లోని త్రయంబకేశ్వర్ జ్యోతిర్లింగ ఆలయ నమూనా, అయోధ్యలోని రామాలయం నమూనాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీంతోపాటు 20 అడుగుల ఎత్తున్న శివుడి విగ్రహాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దామని వివరించారు. కార్తీక మాసంలో వ్రతాలు, నోములతోపాటు దీపారాధనకు ఎంతో ప్రాధాన్యం ఉందని, ప్రజలందరికీ విష్ణువు, శివుడి ఆశీసులు అందాలన్న ఉద్దేశంతో ఈ లక్ష దీపోత్సవాన్ని ఇంత ఘనంగా చేపట్టామన్నారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా కమిటీ సభ్యులతో కలిసి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేపట్టామని, భక్తులకు నూనె, వత్తులు, సహా దీపాలు ఇక్కడే అందిస్తామని వివరించారు.

## గిరిజన సంక్షేమానికి ప్రత్యేక చర్యలు...సోమిరెడ్డి





**వెంకటాచలం, నవంబర్ 8, ప్రభాతవార్త:గిరిజనుల** సంక్షేమంకోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు సర్వేపల్లి శాసనసభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహ న్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని చెముడు గుంట వద్దనున్న సిస్ కళ్యాణమండపంలో ఐదు మండలాల గిరిజనుల సమస్యలకోసం ప్రత్యేక ప్రజా విజ్ఞప్తుల కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈకార్యక్రమా నికి జిల్లా కలెక్టర్ ఆనంద్ మున్సిపల్ కమీషనర్ సూర్యతేజ, జిల్లాలోని గిరిజనుల సంక్షేమానికి సంబందించిన శాఖల అదికారులతో సమీక్ష నిర్వహించారు. 25మంది సచివాలయ సిబ్బందిచేత ప్రత్యేకంగ అర్జీలను సమస్యల వారీగ ఆన్‌లైన్‌చేసి సంబందిత అదికారులకు సమస్యలను పరిష్కరిం చాలని జిల్లా కలెక్టర్, ఎంఎల్ఎ సోమిరెడ్డి సమక్షంలో సమస్యలను పరిష్కరిం చాలని సూసించారు. అనంతరం సోమిరెడ్డి మాట్లాడుతు రాష్ట్రంలో ఎక్కడ లేనివిధంగ గిరిజన సంక్షేమంకోసం చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గిరిజనులకు అన్ని సంక్షేమపదకాలు అందించడమే ఈప్రజా విజ్ఞప్తుల ఉద్దేశ్యమన్నారు. ఆదార్‌కార్డు, రేషన్‌కార్డు, జనన, మరణ ధృవీకరణ పత్రాలు లేక గిరిజనులకు అంద ాల్సిన పథకాలు పూర్తిస్థాయిలో అందడంలేదని తెలిపారు. గిరిజనుల జీవనప్రమాణాలు పెంచి పేదరికం నుంచి ఆయా కుటుంబాలను బైటపడేందుకు విద్య, సంక్షేమం, మౌలిక సదుపాయాలు కల్పనకు అన్ని చర్యలు చేపట్టేందుకు ప్రణాలికా బద్దంగ ముందుకు సాగు తున్నట్లు వెల్లడించారు. గత ప్రభుత్వంలో ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ నిధులు పక్కదారిపట్టి గిరిజనులకు తీరని అన్యాయం చేశారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రుణ రాయితీతో అమలుచేసే పదకాలుకూడా అమలు చేయలేదని మండిపడ్డారు, గిరిజన భూములను ఆక్రమించారని వాటిని సర్వే చేయించి తిరిగి గిరిజ నులకు పంచడం జరుగుతుందన్నారు. సర్వేపల్లి ని యోజకవర్గంలో ఇప్పటికే కొన్ని గిరిజన గ్రామాలను కొన్ని కంపినీలు దత్తతతీసుకొని గిరిజనులు అభివృద్ధికి చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపాడు అన్ని సమస్యలను త్వరితగతిన పరిష్క రించాలి కలెక్టర్ ఆనంద్... గిరిజన విజ్ఞప్తుల కార్యక్ర మంలో వచ్చిన అర్జీలను సమగ్రంగ పరిశీలించి సమస్యల పరిష్కరించేందుకు అదికారులు త్వరితగ తిన చర్యలు చేపట్టా లని కలెక్టర్ ఆనంద్ అదికారు లకు సూసించారు. ఈగిరిజన ప్రత్యేక కార్యక్రమంలో సమస్యలను పరిష్కరించుకునేందుకు మంచి కార్యక్ర ామాన్ని ఏర్పాటుచేసిన ఎంఎల్ఎకి ప్రత్యేక అభినంద ానలు తెలిపారు. ఇదే కార్యక్రమం జిల్లాలోకూడ అన్ని నియోజకవర్గాలలో ఏర్పాటుచేసి గిరిజనుల సమస్యలు పరిష్కరించేందుకు మంచి మార్గమన్నా రు. గిరిజనులిచ్చిన అర్జీలను పరిశీలించి సమస్యలు పరిష్కరించాలని అదికారులకు సూసించారు ఈకార్య క్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ ఆదికారి పరిమళ డ్వామ ఐటిడిఎస్ పిడిలు గంగాభవాని హేనాసృజన్, వ్యవసాయాదికారి సత్యవాణి, జిల్లా వైద్యాదికారి పెంచలయ్య, పంచాయతిరాజ్ ఆర్‌డబ్లుఎస్ విద్యుత్‌శాఖ ఎస్‌ఇలు అశోక్ కుమార్, వెంకటరమణ, విజయన్, మత్యశాఖ జెడి నాగేశ్వర రావు, ఎపిఎం, ఐపి శ్రీనివాసులు, జిల్లా ఉద్యానవనశాఖాదికారి సుబ్బారెడ్డి, తహసిల్‌దార్ శ్రీనివాసులు, ఎంపిడిఒ కల్పన, 5మండలాల తహసిల్‌దార్‌లు ఎంపిడిఒలు సర్వేపల్లి నియోజకవర్గంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీని కలిసిన టీడీపీ నాయకులు



**ఉలవపాడు, నవంబర్ 8, ప్రభాతవార్త** నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డిని నెల్లూరులోని తన నివాసంలో శుక్రవారం ఉలవపాడు మండలానికి చెందిన ఆవుల నరసింహారావు, కే.మదన్ మోహన్, చవిడిబోయిన హరిబాబు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. అనంతరం తాజా రాజకీయ అంశాలు, మండలంలోని సమస్యల గురించి ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఆయన ఎంపీ నిధులతో కొన్ని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## వారాహి ఆధ్వర్యంలో సర్వసభ సమావేశం



**విడవలూరు, నవంబర్ 8, ప్రభాతవార్త** మండలం వావిళ్ళ గ్రామంలో శ్రీ అరవింద స్వామి ఆలయ ప్రాంగణంలో రైతులకు వారాహి ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ కుమారస్వామి ఆధ్వర్యంలో సర్వసభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వేరుశనగ పంటలపై పూర్తి అవగాహన ఉండాలి ఫర్టిలైజర్ రైతుల పట్ల పలు సూచన సలహాలు అందించి అధిక దిగుబడిలో వచ్చే విధంగా తెలియపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకట కృష్ణయ్య, సత్యవాణి, సుజాత, వెంకట కృష్ణయ్య, సుధీర్, హరవర్ధన్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గుండుపల్లిలో సిమెంట్‌రోడ్డు పనులకు శ్రీకారం



**సీతారామపురం నవంబర్ 8 ప్రభాతవార్త** మండలంలోని గుండుపల్లి పంచాయితీ నందు సిమెంట్ రోడ్డు పనులను మండల టిడిపి కన్వీనర్ కప్పా ప్రభాకర్‌రాజు ప్రారంభించారు .అనంతరం ఆయన మాట్లాడుతు పంచాయితీ అభివృద్దే ద్యేయంగా 27.5 లక్షల వ్యవయంతో చేస్తున్న పనులలో భాగంగా సిమెంట్‌రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టామన్నారు. మండలంలోని ప్రతి పంచాయితీలో సిమెంట్‌రోడ్డులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కి ప్రత్యేక ధన్యవాదాలు చెబుతున్నామని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆద్వర్యంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆద్వర్యంలో మరెన్నె అభివృద్ధి పనులు జరుగుతాయని అన్నారు. మండల ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. చేసి ప్రతి పనిలో నాణ్యత ప్రమాణాలు పటిస్తు మండలాన్ని అభివృద్ది పధంలో నడిపిస్తామన్నారు.గుండుపల్లిలోని ఎస్‌టి కాలనీకి సిమెంట్‌రోడ్లు వేయడంతో గ్రామస్తులు మండల కన్వీనర్‌కి,ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## చాగణంరాజుపాలెం సచివాలయం పరిశీలన



**సైదాపురం, నవంబర్ 8, ప్రభాతవార్త** మండల పరిధిలోని చాగణంరాజుపాలెం గ్రామంలో ఉన్న సచివాలయాన్ని ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్ శుక్రవారం పరిశీలించి పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయాల్లో విధులు నిర్వహించే సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ముఖ్యంగా సమయపాలన పాటించాలన్నారు. అలాగే క్షేత్ర స్థాయిలో జరుగుతున్న హెచ్‌హెచ్‌జీయో ట్యాగింగ్ సర్వేను ఆయన పరిశీలించారు. అనంతరం తిప్పిరెడ్డిపల్లి గ్రామంలో జరుగుతున్న జాతీయ గ్రామీణ ఉపాది హామీ పథకం పనులను ఆయన పరిశీలించారు.

## సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**కందుకూరు, నవంబర్ 8, ప్రభాతవార్త** సైబర్ మోసాల పట్ల గ్రామాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఐ కే.వెంకటేశ్వరరావు తెలిపారు. కందుకూరు మండలంలోని కంచర్లగుంట గ్రామాన్ని సీఐ వెంకటేశ్వరరావు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా సీఐ గ్రామస్తులతో మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ మోసాలు ఎక్కువయ్యాయని అన్నారు. అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి మీకు లాటరీ తగిలింది, మీరు గిప్టులు గెలుచుకున్నారు అని చెప్పి.. మొబైల్ వచ్చే ఓటీపీలు చెప్పిండి అమౌంట్ ట్రాన్స్‌ఫర్ చేస్తామంటూ ఫోన్లు చేస్తారని అటువంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. దొంగతనాలు జరుగుతున్నాయని గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## శాస్త్రసాంకేతిక పద్దతులతో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలి



**కందుకూరు, నవంబర్ 8, ప్రభాతవార్త** కందుకూరు మండలంలోని మోపాడు గ్రామంలో మేలైన వ్యవసాయ సాగు పద్దతులు(గ్యాప్)పొలంబడి కార్యక్రమం మండల వ్యవసాయాధికారి వి.రాము ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఏవో రాము మాట్లాడుతూ రైతులు వ్యవసాయాన్ని శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారుల సూచనల మేరకు సాగు చేసుకోవాలని , రైతును శాస్త్రవేత్తగా చేయడమే దీని ఉద్దేశమన్నారు. మోపాడు గ్రామ పరిధిలో వరి రకం కేఎన్‌ఎం 1638 నారుమడి, నాట్లు వేస్తున్నారని, కావున రైతులు నారు నాటే వారం రోజులు ముందు నారుమడిలో ఒక సెంటులో 160 గ్రాములు కార్బోఫ్యురెన్ 3జి గుళికలు వేసుకుని నాటుకోవాలని, పిప్పి పురుగు, ఉల్లికోడు నుండి కాపాడుకోవచ్చున్నారు. 20 నుండి 25 రోజుల నారుని నాటాలని తెలియజేశారు. వరి నాటే ముందు చివరి దుక్కిలో యూరియా 50 కేజీలు, సింగల్ సూపర్ ఫాస్పేట్ 150 కేజీలు లేదా డీఏపీ 50 కేజీలు, మ్యూరేట్ ఆఫ్ పొటాష్ 30 కేజీలు వేసుకోవాలని తెలియజేశారు. ప్రతి 2 మి.లీలకు 20 సెంటి.మీ చొప్పున కాలి బాటలు తీసుకోవాలని సూచించారు. కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా సుడోమోనాస్ 10 గ్రాములు లేదా కార్బన్ డైజిమ్ 1.5 గ్రాములు ఒక కేజీ విత్తనానికి కలిపి విత్తన శుద్ది చేసుకోవాలని తెగుళ్ళ భారి నుండి కాపాడుకోవచ్చని సూచించారు. ప్రకృతి వ్యవసాయాదికారిణి డి.ధనమ్మ మాట్లాడుతూ ఆవు మూత్రం, ఆవు పేడతో బీజామృతం తయారు చేసుకుని విత్తన శుద్ది లేదా నారు శుద్ది చేసుకుని నాటినచో భూమి నుండి విత్తనం నుండి వ్యాపించే శిలీంద్రాల తెగుళ్ల భారి నుండి కాపాడుకోవచ్చుని సూచించారు. ప్రకృతి వ్యవసాయ మోడల్ మేకర్ పి.మాధవ మాట్లాడారు. తృణ, చిరుధాన్యాలు సాగుచేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ మాయాంక్, మోపాడు గ్రామ వ్యవసాయ సహాయకులు ఈ.రమణయ్య, రైతులు పాల్గొన్నారు.

## జెండాదిబ్బలో సిమెంట్‌రోడ్డు పనులకు శ్రీకారం



**సంగం నవంబర్ 8 ప్రభాతవార్త** సంగం మండలం జెండాదిబ్బ గ్రామంలో తెలుగుదేశం నాయకులు,మైనార్టీనాయకులు సిమెంట్‌రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారు. దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సహకారంతో జెండాదిబ్బకు సిమెంట్‌రోడ్డుకి 15 లక్షలు మంజూరు అయినట్లు టిడిపినాయకులు నరేష్ చౌదరి, పెంచలయ్య,ఫయాజ్,షఫి తెలిపారు.ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.భవిష్యత్తులో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నేతృత్వంలో జెండాదిబ్బ గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని అన్నారు.

## అక్రమంగా బెల్టు షాపులు నిర్వహిస్తే చర్యలు



**సైదాపురం, నవంబర్ 8, ప్రభాతవార్త** మండలంలో ఎవరైనా అక్రమంగా మద్యం విక్రయిస్తే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై కాంతి కుమార్ హెచ్చరించారు. మండల పరిధిలోని తోచం గ్రామంలో సిబ్బందితో కలిసి శుక్రవారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ గ్రామంలో అక్రమంగా బెల్టు షాపులు నిర్వహిస్తున్న గిలక వెంకటేశ్వర్లను అరెస్టు చేసి అతని వద్ద నుండి 11 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై కాంతి కుమార్ తెలిపారు.

## భూ సమస్యలపై గ్రామ సర్వే



**ఉలవపాడు, నవంబర్ 8, ప్రభాతవార్త** మండలంలోని చాగల్లు సచివాలయంలో శుక్రవారం భూ సర్వే సమస్యలపై గ్రామ సభ నిర్వహించారు. ఈ సభలో రైతులు స ర్పంచ్ లీలపల్లి లతా చంద్రశేఖర్ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడు తూ గ్రామంలో పంట భూముల్లో రీ సర్వే లో ఎలాంటి తప్పులు ఉన్న గ్రామ సభలో అధికారులకు తెలియజేసి వారి సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు. మండల సర్వేయర్, వీఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణాపురంలో ఫాగింగ్



**ఉలవపాడు, నవంబర్ 8, ప్రభాతవార్త** ఉలవపాడు మండలం కృష్ణాపురం గ్రామంలో సర్పంచ్ మందాడి సుశీలమ్మ ఆదేశాలో ఫాగింగ్ చర్యలు చేపట్టారు. సర్పంచ్, సెక్రటరీ, మెడికల్ ఆఫీసర్ పాల్గొన్నారు.

## వేరుశనగ విత్తనాలు పంపిణీ




**విడవలూరు, నవంబర్ 8, ప్రభాతవార్త** మండలం రామతీర్థం పంచాయతీ గౌరీ పురం గ్రామంలో రైతులకు వేరుశనగ విత్తనాలు కృషీ విజ్ఞాన కేంద్రం సమన్వ యకర్త డా. జి. లలిత శివ జ్యోతి ఆద్వర్యంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేరుశనగ పంట నందు సామూహిక ప్రథమశ్రేణి ప్రదర్శన క్షేత్రం నిర్వహించడం జరిగిందన్నారు. రైతులకు విశిష్ట రకం విత్తనం, ట్రైకోడెర్మ ఇవ్వడం వేరుశనగ పంటను ఆశించు పురుగులు తెగుళ్ల యాజమాన్యం గుర్తుంచుకోవాలన్నారు.తప్పనిసరిగా విత్తనశుద్ధి చేసుకోవాలని, ట్రైకోడెర్మ దుక్కిలో వేయాలి తద్వారా కుళ్ళు తెగుళ్ళు నులిపురుగులను ఈ రకం కొంతమేర తట్టుకొనే శక్తి ఉందని రైతులు వేసుకోవాలని సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయకుమార్ నాయక్, రైతు సేవ కేంద్రం వ్యవసాయ సహాయకులు సాయి మహేష్, రైతులు పాల్గొన్నారు.

## నైపుణ్య గణన శిక్షణా తరగతులు



**లింగసముద్రం, నవంబర్ 8, ప్రభాతవార్త** మండల కేంద్రమైన లింగసముద్రంలో మం డల పరిషత్ కార్యాలయంలో నైపుణ్య గణన శిక్షణా తరగతులు సర్వేకి సం బంధించి సచివాలయ సిబ్బం దికి శుక్రవారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీఓ కే.శ్రీనివాసులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పొలాన్ని అక్రమంగా దున్నేశారని ఫిర్యాదు



చేజర్ల నవంబర్ 8 ప్రభాతవార్త చేజర్ల మండలం పాతపాడు గ్రామంలో సర్వే నెంబర్ 636లో సాగు చేస్తున్న తన మినుము పంటను కొందరు అక్రమంగా దున్నేసారని పెంచలరెడ్డి అనే రైతు శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ పొలం వ్యవహారం ఆత్మకూరు కోర్టులో ఉండడంతో పట్టాభిరామిరెడ్డితోపాటు అతడి అనుచరులు ట్రాక్టర్‌తో పంటను అక్రమంగా దున్నేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. వారిపైన క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈవిషయమై చేజర్ల ఎస్‌ఐప్రభాకర్‌ను వివరణ తీసుకునేందుకు ఫోన్ చేయగా ఆయన అందుబాటులోకి రాలేదు.

## స్కిల్ సర్వే పనులు తొలగించాలని విజ్ఞప్తి



**ఇందుకూరుపేట, నవంబర్ 8, ప్రభాతవార్త** ఇందుకూరుపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే.నాగేంద్రబాబు మండల స్థాయిలో సచివాలయ ఏఎన్‌ఎంలు, ఇతర శాఖలకు సంబంధించిన స్కిల్ సర్వే పనులు తొలగించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. దీనిలో భాగంగా సచివాలయం ఏఎన్‌ఎంలకు మెడికల్ సంబంధిత జాబ్ ఛార్ట్‌తో పాటు జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్ళడంతో పాటు, పలు యాప్‌లతో తలమునకలవుతున్నామని, సోమ, గురువారాలు అడల్న బీసీజీ వాక్సినేషన్ కార్యక్రమం, బుధ, శనివారాలు చిన్నారులకు గర్భవతులకు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం, ఫ్రైడే శానిటేషన్ కార్యక్రమాలు, ఫీవర్ సర్వేలు, కమ్యూనికేబుల్ నాన్ కమ్యూనికేబుల్ డిసిజెస్‌పై అవగాహన కార్యక్రమాలు ఇలా పలు జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సేవలందిస్తున్నామని, ఇలాంటి పరిస్థితుల్లో కూడా ప్రభుత్వం సూచించిన విధంగా పెన్షన్ కార్యక్రమంలో కూడా పాల్గొని విజయవంతం చేస్తున్నామని కావున ఇతర శాఖలకు సంబంధించిన స్కిల్ సర్వే నుండి మమ్మల్ని మినహాయించాలని ఏపీ హంస ఇందుకూరుపేట తాలూకా పబ్లిసిటి సెక్రటరీ ధనలక్ష్మి, జాయింట్ సెక్రటరీ రాజ్యలక్ష్మి, సచివాలయ హెల్త్ సెక్రటరీలు సుజాత, యానాదమ్మ, సుశీల, హుస్నా, జయలక్ష్మి, విజయలక్ష్మి, షీలా నవనీత, సుజాత తదితరులు పాల్గొని విజ్ఞప్తి చేశారు. వైద్య ఆరోగ్య శాఖ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ కృష్ణబాబు, వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ వాకాటి కరుణ దృష్టికి సచివాలయం ఏఎన్‌ఎంలు స్కిల్ సర్వే, ఇతర సమస్యలు గురించి చర్చించి న్యాయం జరిగేటట్లు వ్యవహారించిన ఏపీ హసం రాష్ట్ర అధ్యక్షులు అరవ పాల్‌కి, జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకరరావుకు ధన్యవాదాలు తెలియజేశారు.

## రెండు కార్లు ఢీ నలుగురు గాయాలు



**కొడవలూరు (విడవలూరు), నవంబర్ 8, ప్రభాతవార్త** మండలం జాతీయ రహదారిపై రెండు కార్లు ఢీకొన్న సంఘటన చంద్రశేఖరపురం గ్రామంలో చోటు చేసుకుంది.ఈ ప్రమాదంలో నలుగురికి గాయాలైనాయి. క్షతగాత్రులను 108 ద్వారా నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## చేవూరులో గుడ్ అగ్రానమిక్ ప్రాక్టిస్‌పై పొలంబడి



**గుడ్లూరు, నవంబర్ 8, ప్రభాతవార్త** మండలంలోని చేవూరు గ్రామంలో గుడ్ ఆగ్రానమిక్ ప్రాక్టిస్ పై పొలం బడి కార్యక్రమం వ్యవసాయాధికారి బి.రవికుమార్ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి సహాయ వ్యవసాయ సంచాలకులు పి.అనసూయ పాల్గొని మాట్లాడారు. పొలంబడి 14 వారాలు శిక్షణా తరగతులు జరుగుతాయన్నారు. రైతులు అన్ని వారాలు హాజరై సాగుబడిలో పద్దతులను పాటించి మేలైన, అధిక దిగుబడులు సాధించాలని మానవిచేశారు. కేవీకే సీనియర్ శాస్త్రవేత్త హెడ్ డాక్టర్ జి.ప్రసాద్‌బాబు వరి నారుమడిలో యాజమాన్య పద్దతుల గురించి వివరించారు. వరి విత్తేముందు కిలో విత్తనానికి 2 గ్రాములు కార్బండిజమ్ మందుతో కలిపి విత్తన శుద్ది చేసుకోవాలని తెలిపారు. 20 లీటర్ల నీటిలో 500 మి.లీ అజోస్పైరిల్లం, పీఎస్‌బీ, కేఎస్‌బీ వంటి జీవన ఎరువులను కలిపి నారును అందులో అరగంట నానబెట్టి నాట్లు వేసుకుంటే దిగుబడులు పెరుగుతాయని సూచించారు. 5 సెంట్ల నారుమడి ఎకరాకు సరిపోతుందని అందులో 200 కిలోల చివికిన పేడ ఎరువుల, 4.5 కిలో యూరియా, 6.5 కిలోల సింగిల్ సూపర్ పాస్పేట్, 1.5 కిలోల మ్యూరేజ్ ఆఫ్ పొటాష్ ఎరువులను వేసుకోవాలని తెలిపారు. 14 రోజుల తర్వాత ఇంకో 5 కిలోల యూరియా వేసుకోవాలని తెలిపారు. ఉల్లికోడు రాకుండా తీసుకోవాల్సి చర్యల గురించి వివరించారు. ఆయా గ్రామాల రైతులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు బుచ్చి సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్‌కి అంతరాయం

**బుచ్చి నవంబర్ 8 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం సబ్‌స్టేషన్ పరిధిలో ఈనెల 9 వ తేది శనివారం ఉదయం 9 గంటల నుండి మద్యహ్నం 2 గంటల వరకు విద్యుత్‌కి అంతరాయం ఏర్పడుతుందని టౌన్ ఏఇ మనోహర్ తెలిపారు. సబ్‌స్టేషన్ మరమ్మత్తుల కారణంగా విద్యుత్‌కి అంతరాయం ఏర్పడుతుందని ఆయన తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## అవినీతిని నిర్మూలించాలంటే యువత నడుం బిగించాలి




**బుచ్చి నవంబర్ 8 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో న్యాయవిజ్ఞాన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా నెల్లూరు జిల్లా లోక్ అదాలత్ సెక్రటరీ మరియు సీనియర్ సివిల్ జడ్జి కె.వాణి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు అవినీతిని నిర్మూలించాలంటే యువత నడుం బిగించాలని ఆయన పిలుపునిచ్చారు. యావత్ దేశానికి బంగారు భవిష్యత్తు నిర్దేశించేంది ప్రజలే అని ఆమె తెలియజేశారు. అనంతరం లీగల్ సెల్ అధారిటి సభ్యులు ఎం.సుబ్బారెడ్డి మాట్లాడుతు నిరక్షరాసులకు అర్ధమయ్యేలా ప్రపంచ మానవ హక్కుల సంఘం వారి హక్కుల సంఘం వారి హక్కుల కోసం పోరాటం చేస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరు తమ హక్కుల సంరక్షణకు నిర్భయంగా నిలబడి పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని గుర్తు చేశారు. సమాజంలో వరకట్నం వేదింపులు అవినీతి అంటరానితనం,బాల్య వివాహాలు భూకబ్జాలు వంటివి మానవ హక్కులను హరిస్తున్నాయని అన్నారు. వీటిని ఎదుర్కొని దేశ ప్రజలందరికి మానవ హక్కుల అందేలా చూసేందుకు ప్రపంచ మానవ హక్కుల సంఘం ఏర్పడిందని అన్నారు. మానవ హక్కుల ఉల్లంఘన జరగకుండా ఉండడానికి రక్షణ వలయంగా ప్రపంచ మానవ హక్కుల సంఘం నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. అనంతరం గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్దుల యొక్క హక్కుల గురించి తెలియజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో నెల్లూరు నాల్గవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి బాస్కర్, ఎక్సజ్‌జూనియర్ జడ్జి సుయోధన, మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి లోకనాదం, నాయుడుపేట జూనియర్ సివిల్ జడ్జి సంయుక్త,కోవూరు జూనియర్ సివిల్ జడ్జి శివసమత, బుచ్చిరెడ్డిపాళెం తహసిల్దారు అంబటి వెంకటేశ్వర్లు,ఎంపిడిఒ శ్రీహరి,మున్సిఫల్ కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి,ఎస్‌ఐ సంతోష్‌రెడ్డి, కౌన్సిలర్,విఆర్‌ఒ నారాయణరెడ్డి అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశంలో సమస్యలు ఏకరువు

**సీతారామపురం నవంబర్ 8 ప్రభాతవార్త** పేదలందరికి ఉపాధీ పనులు కల్పించాలని సీతారామపురం బిట్1 ఎంపిటిసి పిసి అల్లూరు రాజు కోరారు. శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి చింతంరెడ్డి పద్మావతి అద్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో అల్లూరు రాజు పలు సమస్యల గురించి మాట్లాడారు.ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రతి పేద కుంటుంబంకి ఉపాధీ పనులు కల్పించి ఆర్ధిక భరోసా కల్పించమని చెబుతుంటే మండలంలో అలాంటి పరిస్థితి కనబడడం లేదన్నారు. అనంతరం ఎంపిపి చింతంరెడ్డి పద్మావతి మాట్లాడుతు పేదలందరికి ఉపాధీ కల్పించాలని కోరారు. మండల అభివృద్దికి తమవంతు సహకారాన్ని అందిస్తామన్నారు.అనంతరం అధికారులు వారివారి పనులకు సంబందించిన నివేదికలను వివ రించారు. జడ్‌పిటిసి చెరుకుపల్లిరమణారెడ్డి,ఎంపిడిఒబాస్కర్,ఎంపిటిసిలు,సర్పంచ్‌లు,అధికారులు పాల్గొన్నారు.

## బాలికోన్నత పాఠశాలలో శుభదిన్ భోజన్ తిథి భోజన్

**కోవూరు, నవంబర్ 8 ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో సోమవారం శుభదిన్ భోజన్ తిథి భోజన్ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానో పాధ్యా యురాలు ఝాన్సీరాణి పాఠశాలలోని 900 మంది విద్యార్థులకు అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఉపాధ్యాయులు ప్రధానో పాధ్యా యురాలిని ప్రత్యే కంగా అభినందించారు.



## స్త్రీనిధి రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

**కోవూరు, నవంబర్ 8 ప్రభాతవార్త** : కోవూరు సంఘమిత్ర పరిధిలోని 6 మండలాలకు సంబంధించిన స్త్రీనిధి వసూళ్లు 90 శాతం ఉన్నాయని స్త్రీనిధి మేనేజర్ మేరీ తెలిపారు. కోవూరులోని సంఘమిత్ర కార్యాలయంలో సోమవారం ఆమె ఏపీఎం సుబ్బరాజుతో పలు విషయాలను చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన స్త్రీనిధి ద్వారా కోవూరు మండలానికి 7 కోట్ల మేర రుణాలు అందించాలని లక్ష్యంగా నిర్ణయించగా ఇప్పటివరకు 3.5 కోట్లు రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. డిసెంబర్ నెలాఖరు లోగా మిగిలిన 3.5 కోట్ల రుణాలను గ్రూపులకు అందించేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం స్త్రీనిధి ద్వారా పొదుపు గ్రూపు సభ్యులకు 10 లక్షల మేర యూనిట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఈ 10 లక్షలతో సెంట్రింగ్, సూపర్‌మార్కెట్, హైరర్స్, ఎంబ్రాయిడరీ వంటి వాటిని గుర్తించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కోవూరు మండలానికి సంబంధించి మోడేగుంట, గంగవరం, పడుగుపాడు సంఘ బంధాల్లో స్త్రీనిధికి సంబంధించి 18 లక్షల మేర రుణాలు బకాయిలు ఉన్నాయన్నారు. దీని కోసం ప్రత్యేక రికవరీ బృందాలను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. స్త్రీనిధి ద్వారా తీసుకున్న రుణాలకు డాక్యుమెంటేషన్ చార్జీలు కానీ, ఇతరత్రా ఏమీ ఉండవని, కేవలం ఇర్సూరెన్స్ మాత్రమే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర కార్యదర్శి ధనమ్మ, సీసీలు రాజశేఖర్, చైతన్య, రాము, తదితరులు ఉన్నారు.

## స్మార్ట్ విద్యుత్ మీటర్లు బిగించడం ఆపాలి

**కోవూరు, నవంబర్ 8 ప్రభాతవార్త :** విద్యుత్ సంస్కరణల పేరుతో ఆదాని సంస్థతో కుదుర్చుకున్న ఒప్పందంలో భాగంగా ప్రతి ఇంటికి విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని, వీటిని వెంటనే ఆపాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు జె. వెంకమరాజు డిమాండ్ చేశారు. కోవూరు మండలం గంగవరం పంచాయతీ పరిధిలో కోవూరు మండల సీపీఎం కమిటీ ప్రజా పోరు యాత్రలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై జాతా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు బిగించి ఇప్పుడు ఇస్తున్న విద్యుత్ సబ్సిడీని ఎత్తివేసి సెల్ఫ్‌ఫక్షన్ రీచార్జ్ చేసుకుని ఏ విధంగా వాడుతామో అదేవిధంగా స్మార్ట్ మీటర్ కూడా రీచార్జ్ చేసుకునే విధానాన్ని 2025 జనవరి కానుకగా ప్రభుత్వం తీసుకురావడాన్ని సీపీఎం పూర్తిగా వ్యతిరేకిస్తుందన్నారు. గత ప్రభుత్వం మాదిరిగానే ప్రస్తుతం ప్రభుత్వం కూడా ప్రైవేట్ విద్యుత్ ఉత్పత్తిదారుని వద్ద నుంచి ఒక యూనిట్ 7.61 రూపాయలతో కొనుగోలు చేసి వినియోగదారులపై చార్జీల పేరుతో 1 లక్షా 20 వేల కోట్ల భారాన్ని మోపుతుందన్నారు. రాబోయే కాలంలో విద్యుత్ చార్జీలపై పెద్ద ఎత్తున పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నేతలు శేషయ్య, బుజ్జయ్య, ఎస్‌కే బాబు, శ్రీనివాసులు, అఫ్రోజ్, పెద్దబ్బయ్య, రమేష్, మల్లికార్జున్‌రెడ్డి, సురేష్, తదితరులు ఉన్నారు.




## రీ సర్వేలో భూముల సమస్యలకు పరిష్కారం

**కోవూరు, నవంబర్ 8 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో నిర్వహిస్తున్న రీ సర్వే గ్రామ సభల్లో భూములకు సంబం ధించి ఏమైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించేలా తగు చర్యలు తీసుకుంటామని కోవూరు తహసీల్దార్ నిర్మలా నంద బాబా అన్నారు. కోవూరు మండలం మోడేగుంట , చెర్లోపాలెం గ్రామ పంచాయతీల్లో శుక్రవారం రీ సర్వే గ్రామ సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రీ సర్వే గ్రామ సభలను రైతులు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. గతంలో జరిగిన రీ సర్వేల కారణంగా రైతులకు తమ భూములకు సంబంధించిన ఏమైనా సమస్యలు ఉంటే లిఖితపూర్వకంగా ఆ సమస్యను ఫిర్యాదు చేస్తే వాటిని పరిశీలించి రైతులకు న్యాయం చేసేలా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగామోడేగుంట , చెర్లోపాలెం గ్రామ పంచాయతీల్లో రైతుల నుంచి 30 అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాకేష్, మండల సర్వేయర్ రమేష్ గౌడ్, టీడీపీ సీనియర్ నాయకులు శ్రీధర్‌నాయుడు, దాసరి మురళి, మాజీ సర్పంచ్ మల్లికార్జున, గ్రామస్తులు ఉన్నారు.




## గృహ సందర్శన తప్పనిసరి

**కోవూరు, నవంబర్ 8 ప్రభాతవార్త :** అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న అంగన్ వాడీ కార్యకర్తలు తప్పనిసరిగా గృహ సందర్శన చేసి గర్భవతులు, బాలింతలకు పౌష్టికాహారంపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక అన్నారు. కోవూరు మండలం నందలగుంట అంగన్‌వాడీ కేంద్రాన్ని శుక్రవారం ఆమె ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రాల్లో చిన్నారుల హాజరు శాతాన్ని పెంచేలా కార్యకర్తలు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గర్భవతులు, బాలింతలు కూడా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా చిన్నారుల బరువు, ఎత్తు తూచి రిజిస్టర్‌లో నమోదు చేసి ప్రభుత్వం అందిస్తున్న కందిపప్పు, పామాయిల్, తదితర వస్తువులను పరిశీలన చేపట్టారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు ఉన్నారు.



## నేడు 4గంటల పాటు విద్యుత్ కోత



**కోవూరు, నవంబర్ 8 ప్రభాతవార్త :** కోవూరు ట్రాన్స్‌కో సబ్ డివిజన్ పరిధిలోని కోవూరు రూరల్, కోవూరు టౌన్, ఇనమడుగు ప్రాంతాల్లో 33/11 కేవీ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ మరమ్మతులు చేస్తున్న దృష్ట్యా శనివారం ఉదయం 9 గంటల నుంచి 1 గంట వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో డీఈ మధుసూదన్‌రెడ తెలిపారు. శుక్రవారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మరమ్మ తులు చేస్తున్న దృష్ట్యా పై సమయాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఈ విషయాన్ని: కోవూరు ట్రాన్స్‌కో సబ్ డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు అవగాహన చేసుకుని సహకరించాలన్నారు. అత్యవసర విభాగానికి సంబంధించిన వారు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

## నేడు జలదంకి మండలంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

**జలదంకి, నవంబర్8, ప్రభాతవార్త:** జలదంకి మండలంలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం వుంటుందని ఎఇ కృష్ణకిషోర్ నేడొకప్రకటనలో తెలియజేశాడు. మండలంలోని జలదంకి, అన్నవరం, చోడవరం, బ్రాహ్మణక్రాక, కొత్తపాళెం విద్యుత్ ఉపకేంద్రాలలో సబ్‌స్టేషన్‌ల్ల మరమ్మత్తులు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఉదయం 8గంటలనుంచి, మద్యాహ్నం వంటి గంటవరకు అంతరాయం వుంటుందని కావున వినియోగదారులు సహకరించాలని ఆయన విజ్ఞప్తిచేశాడు.

## నేడు మరమ్మత్తుల కారణంగా 5గంటలపాటు విద్యుత్ సరఫర నిలిపివేత

**బిట్రగుంట, నవంబర్8, ప్రభాతవార్త:** బోగోలు మండలంలో 11కెవి సబ్‌స్టేషన్ పరిదిలో మరమ్మత్తుల కారణంగ శనివారం ఉదయం 9గంటలనుంచి మద్యాహ్నం రెండు గంటలవరకు విద్యుత్ సరఫర తాత్కాలికంగ నిలిపివేయడం జరుగుతుందని ట్రాన్స్‌కో ఎఇ జడరాయ తెలిపాదు కావున వినియోగదారులు తమకు సహకరించాలని ఆయన కోరారు.

## 17న శృంగేరి పీఠాధిపతి కొండబిట్రగుంటకు రాక

**బిట్రగుంట, నవంబర్8, ప్రభాతవార్త:** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీప్రసన్నవేంకటేశ్వరస్వామి దేవస్థానానికి ఈనెల 17వ తేదీనకార్నాటక రాష్ట్రం శృంగేరిలోని శారదాపీఠం పీఠాధిపతి శ్రీశ్రీ విధుశేఖర భారతి సన్నిదానం రానున్నట్లు ఆలయ ఇఒ అరవ రాధాకృష్ణ తెలిపాదు రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి సహకారంతో కావలి శాసనసభ్యులు దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి దేవస్థానంలో చేపట్టే ఆలయ ప్రాకారం మరియు గాలిగోపురంలకు విధుశేఖర భారతి సన్నిదానం శంకుస్థాపన జరుగుతుందని కావు ఈకార్యక్రమంలో నియోజక వర్గంలోని భక్తులంత హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## మోర్లవారిపాలెంలో నలుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దగుమాటి



**కావలిరూరల్, నవంబర్08 ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం తుమ్మలపెంట పంచాయితి మోర్లవారిపాలెం గ్రామానికి చెందిన చేజర్ల నాగయ్య రమాదేవి కుమారుడు వెంకటేష్ నలుగు కార్యక్రమం శుక్రవారం మోర్లవారిపాలెం గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమానికి కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పాల్గొని నూతన వధూవరుడు వెంకటేష్‌ను ఆశీర్వదించడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామప్రజలు ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డికి ఘనస్వాగతం పలికి ఆయనను సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టి తుమ్మలపెంట గ్రామ ప్రధానకార్యదర్శి యంయస్ గౌడ్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో మంత్రి పర్యటన 10న

**ఆత్మకూరు, నవంబర్8ప్రభాతవార్త:** ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు ,రాష్ట్రదేవాదా య - ధర్మాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదివారం ఆత్మకూరులో పర్యటిస్తారని నెల్లూరు క్యాంప్ కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. 10వ తేదీ ఆదివారం సాయంత్రం 4గంటలకు ఆత్మకూరు ప్రభుత్వ హైస్కూల్ ప్రాంగణంలో ఎపిఎంఐపి ద్వారా 214మంది లబ్ధిదారులకు 2.55కోట్ల విలువ కలిగిన డ్రిప్ మరియు స్ప్రింకర్లు యూనిట్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని, సాయంత్రం 5గంటలకు 68వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి నెట్‌బాల్‌టోర్నమెంట్స్ అండర్ 19 బాయ్స్ , గర్ల్స్ రాష్ట్రస్థాయి పోటీలు ప్రారంభిస్తారని , అనంతరం సాయంత్రం 7గంటలకు ఆత్మకూరు శ్రీధర్ గార్డెన్స్ కళ్యాణమండపంలో జరిగే వివాహ కార్యక్రమంలో పాల్గొంటారని వారు తెలిపారు.

## అట్రాసిటీ చట్టంపై అవగాహనా సదస్సు

**మర్రిపాడు, నవంబర్ 8ప్రభాతవార్త:** మర్రిపాడు మండలంలోని పొంగూరు జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల అట్రాసిటీ చట్టంపై నెల్లూరు నేర పరిశోధనా సంస్థ ఆధ్వర్యంలో అవగాహనా సదస్సును శుక్రవారం నిర్వహించారు. సిఐడి డిఎస్‌పి కోటారెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు అట్రాసిటీ చట్టం ముఖ్య ఉద్దేశం ఏవిధంగా పనిచేస్తుంది, బాధితులకు పరిహారం ఏవిధంగా అందజేస్తారో వివరించారు. రాష్ట్ర అడిషనల్ డిజిపి రవిశంకర్ అయ్యన్నార్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోనే ప్రతి జిల్లాలో అట్రాసిటీ యాక్ట్‌పై అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తు న్నారన్నారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు డియస్పీ వేణుగోపాల్, సిఐ గంగాధర్, సిఐడి సిఐ బాలకృష్ణ, మర్రిపాడు ఎస్ఐ శ్రీనివాసరావ్, జూనియర్ కళాశాల ప్రిన్స్‌పాల్ హనుమంతు, ప్రధానోపాధ్యాయులు సుబ్రహ్మణ్యం, తహసిల్దార్ అనిల్‌కుమార్‌యాదవ్, ఎంఇఒ ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




## వక్ఫ్‌ఆస్తుల పరిరక్షణకై నిధులు పెంచాలి

**మర్రిపాడు, నవంబర్ 8ప్రభాతవార్త:** మర్రిపాడు మండల ఆవాజ్ ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీల సమస్యలపై ఆవాజ్ కమిటీ మండల ఉపాధ్యక్షుడు రహం తుల్లా ఆధ్వర్యంలో ఇన్‌చార్జ్ తహ షిల్దార్ అనిల్‌కుమార్ యాదవ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. ముఖ్యంగా మైనార్టీ విద్యార్థులకు విదేశీ విద్యాపథకం పేద ముస్లింలకు దుల్హన్ పథకం కింద లక్ష రూపాయలు ఆర్థిక సహాయం 50ఏళ్ళకే పెన్షన్ సదుపాయం కల్పిస్తామన్నారు. ఆరునెలలుగా పెండింగ్‌లో ఉన్న ఇమామ్ మౌసంలా జీతాలను వెంటనే విడుదల చేయాలని, మసీదులు కబురుస్తాన్, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకై నిధులు పెంచాలన్నారు. ఈకార్యక్రమంలో ఆవాజ్ కమిటీ సభ్యులు సయ్యద్ మహబూబ్ దాదా , షేక్ అబ్దుల్లా ,ఇమామ్, వస్తాద్ తదితరులు పాల్గొన్నారు.



## చైన్ స్నాచింగ్ వ్యక్తులను అరెస్ట్ చేసిన టూటౌన్ పోలీసులు

**కావలి, నవంబర్ 08 ప్రభాతవార్త :** కావలి రెండవపట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో బంగారు దండలు చోరీ చేసిన దుండగులను కావలి టూటౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారివద్ద ఉన్న మూడు సవర్ల తాళిబొట్టు సరుదును స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం కావలి టూటౌన్ పోలీసుస్టేషన్‌లో సర్కిల్ ఇన్స్‌పెక్టర్ గిరిబాబు వివరాలు వెల్లడించారు. కావలి వైకుంతపురం చేవూరుతోటకు చెందిన గొట్టిపాటి హైమావతి వైకుంతపురం శివారులోని అటవిప్రాంతంలో బర్రెలు మేపుకు వస్తుండగా ఈ ఏడాది జనవరి 12వ తేదీ ఇద్దరు వ్యక్తులు ఆమె మెడలోని బంగారు దండను చోరీ చేశారు. బాధితురాలు టూటౌన్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఫిర్యాదును పురస్కరించుకుని నేరానికి పాల్పడిన దుండగుల కోసం పోలీసులు గాలిస్తున్నారన్నారు. టూటౌన్ యస్ఐ యం.గోపీచంద్ రాబడిన సమాచారం మేరకు ఈ రోజు దుండగులు ఇద్దరిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. వారివద్ద ఉన్న మూడు సవర్ల తాళిబొట్టు సరుదును స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. వారికి న్యాయమూర్తి రిమాండ్ ఇచ్చారన్నారు. కావలి వైకుంతపురం దర్గావీధికి చెందిన షేక్.సల్మాన్, పెంకుల ఫ్యాక్టరి రోడ్డుకు చెందిన యల్లంటి వేణులను అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో యస్ఐ యం.గోపీచంద్, పోలీసులు పాల్గొన్నారు.



## డిబియస్ కళాశాలలో ముగిసిన కబడి పోటీలు

**కావలి, నవంబర్ 08 ప్రభాతవార్త :** కావలి డిబియస్ ఇంజనీరింగ్ కళాశాలలో మూడు రోజులపాటు జరిగిన అంతర్ జిల్లాస్థాయి అండర్19 కబడి పోటీలు శుక్రవారంతో ముగిసాయి. హోరాహోరీగా ఎంతో ఉత్కంఠ భరితంగా ఈ పోటీలు జరిగాయి. విజేతగా ఈస్ట్ గోదావరి గెలిచింది. మొత్తం 13జిల్లాల జట్లు మూడు రోజులపాటు కబడి పోటీలు జరుగగా ఫైనల్లో రెండు జిల్లాల మధ్యే పోటీ నెలకొనింది. ఫైనల్ విజేతగా ఈస్ట్‌గోదావరి జిల్లా విజయకేతనం ఎగురవేసింది. ఈ పోటీల్లో రెండవ విజేతగా శ్రీకాకుళం, మూడవ విజేతగా నెల్లూరు జట్లు గెలుపొందాయి. ఈ కార్యక్రమంలో డిబియస్ ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్ దామిశెట్టి శ్రీనివాసులు నాయుడు పాల్గొని విజేతలను అభినందించారు. కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్‌నాయుడు, ప్రిన్సిపాల్ డాక్టర్ పివి.రావు, ఎఒ జి.రమేష్‌బాబు, డివిఇఒ మధుబాబు, ఆర్ఐ ఒ.శ్రీనివాసులు, స్టేట్ కబడి అబ్జర్వర్ గంగాధర్, నెల్లూరుజిల్లా అండర్ 19 అర్గనైజింగ్ కార్యదర్శి డి.శిరీష, డియస్‌డిఒ రాజు, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వై.సత్యనారాయణ, జడ్పిహెచ్‌యస్ స్కూల్ పిడి చిరంజీవి, డిబియస్ ఫిజికల్ డైరక్టర్ దాసరి శివసాగర్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ అథ్లెటిక్ పోటీలకు సాగరం విద్యార్థిని ఎంపిక

**అనంతసాగరం, నవంబర్ 8ప్రభాతవార్త:** మండలంలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని షేక్ మాహిన్ అండర్ 14 అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ కనపరచి జాతీయ పోటీలకు ఎంపికైందని ప్రధానో పాధ్యా యురాలు లక్ష్మీప్రసన్న శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 6,7 తేదీల్లో ఏలూరు జిల్లా కైకరంలో జరిగిన 68వ స్కూల్ గేమ్స్ ఫెడ్రేషన్ అండర్ 14 అథ్లెటిక్ పటీల్లో 80మీటర్ల హర్డిల్స్ విభాగంలో షేక్ మాహిన్ తన అత్యుత్తమ ప్రతిభ కనపరచి రాష్ట్రస్థాయిలో ద్వితీయస్థానంలో నిలిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైందని, డిసెంబర్ నెలలో జార్ఖండ్‌లో జరిగే జాతీయస్థాయి అథ్లెటిక్ పోటీల్లో తను పాల్గొననుందని ఆమె తెలిపారు. ఈసందర్భంగా పాఠశాల హెచ్‌ఎం బట్రెడ్డి లక్ష్మీప్రసన్న , పాఠశాల సిబ్బంది తల్లిదండ్రులు అబ్దుల్ గఫార్, రజియా విద్యార్థి సాధించిన విజయానికి ఆమెను అభినందించి హర్షం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు, పాఠశాల టీచర్ల ప్రోత్సాహంతోనే తను ఈ విజయం సాధించానిని విద్యార్థిని షేక్ మాహిన్ తెలిపారు.



## ఘనంగా యానాది సంఘాల ఆవిర్భావ దినోత్సవం

**నెల్లూరు, నవంబర్ 8, ప్రభాతవార్త -వైద్యం :** నంగరంలోని నక్కలోళ్ళ సెంటర్లో ఉన్న స్థానిక గిరిజన భవన్ నందు యానాది సంఘాల మహాకూటమి ఆవిర్భావ దినోత్సవాన్ని వ్యవస్థాపక అధ్యక్షులు బాపట్ల వెంకటపతి, నెల్లూరు నగర మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్ చేతుల మీదుగా శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం పొంది 78 సంవత్సరాలు అవుతున్న యానాదుల జీవితాలలో మార్పు రాలేదని కావున ప్రభుత్వాలు కనీస అవసరాలైన రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు, ఇంటి స్థలాలు ఉద్యోగ కల్పన కోసం అవకాశాలు, విద్యార్థులకు హాస్టల్ సదుపాయాలు కల్పించాలని, అలాగే ఎస్టీ వర్గీకరణ చేపట్టాలని, అలాగే యానాదులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, ఐటీడీఏ ద్వారా యానాదులకు మెరుగైన సౌకర్యాలు అందించాలని ఉద్యోగ అవకాశాలు, రాజకీయంగా యానాదులకు సముచిత న్యాయం కల్పించాలని ప్రభుత్వానికి తమ వినతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సరస్వతమ్మ, మాకాని వెంకటేశ్వర్లు, ఏకొల్లు సుధీర్‌బాబు, పొట్లూరు శ్రీనివాసులు, కళావతి, సుబ్బయ్య, తిరుమలశెట్టి శ్రీనివాసులు, తలపల జయవర్ధన్, జయలక్ష్మి, సంజీవరావు, నాగయ్య, నవీన్ బాబు, నరేష్, మురళి, యానాది సంఘాల మహాకూటమి కు చెందిన ఉద్యోగ, విద్యార్థులు మేధావులు, మహిళలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## రుసుం లేని స్మార్ట్ మీటర్లు

**నెల్లూరు, నవంబర్ 8, ప్రభాతవార్త-వైద్యం :** స్మార్ట్ మీటర్లకు ఎటువంటి రుసుం చెల్లించనవసరం లేదని, ఏపీఎస్‌పీడీసీఎల్ సంస్థ స్మార్ట్ మీటర్లను ఉచితంగా బిగిస్తుందని జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ వి.విజయన్ తెలిపారు. శుక్రవారం నగరంలోని విద్యుత్ భవన్‌లో విలేకర్లతో విజయన్ మాట్లాడుతూ వినియోగదారులు ఎటువంటి అపోహలకు లోను కావద్దని, ఎటువంటి రుసుం మీ దగ్గర వసూళ్లు చేయమని, ఇది పూర్తిగా డిపార్టుమెంట్ వారే మీటర్లను బిగిస్తారని కాబట్టి ఈ విషయంలో ఎటువంటి సందేహం పడవద్దని తెలియజేశారు. ఈ స్మార్ట్ మీటర్ల వల్ల చాలా ఉపయోగం ఉందని ఈ స్మార్ట్ మీటర్ నెల చివరి రోజు అనగా 30 వ తేదీ కాని 31వ తేదీ కానీ అర్ధరాత్రి 12 గంటలకు ఎంత రీడింగ్ ఉందో అదే రీడింగ్‌తో బిల్లింగ్ జరుగుతుందని అనగా మొదటి వారంలో ఎప్పుడు రీడింగ్ తీసిన ఫైనల్ రీడింగ్ 31వ తేదీ అర్ధరాత్రి రికార్డు అయిన రీడింగ్ తోనే బిల్లింగ్ జరుగుతుందని తెలిపారు. ఖచ్చితమైన రీడింగ్ కోసమే ఈ స్మార్ట్ మీటర్‌ను బిగిస్తున్నారని తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో 8వేల స్మార్ట్ మీటర్లు బిగించడం జరిగిందని, జిల్లాలోని అన్ని డివిజన్లో ఈ స్మార్ట్ మీటర్ల బిగింపు పక్రియ కొనసాగుతూ ఉందని రోజుకు దాదాపు 300 మీటర్లు బిగిస్తున్నారని తెలియజేశారు. గవర్నమెంట్ సర్వీసులకు దాదాపు 5 వేల సర్వీసులకు మీటర్లను బిగించడం జరిగిందని అలాగే 200 యూనిట్లు దాటిన వారికి కూడా బిగిస్తున్నాని తెలియజేశారు.



## ముసాయిదా ఓటర్ల జాబితా

**వింజమూరు, నవంబర్ 8 ప్రభాతవార్త:** కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శని, ఆదివారాల్లో బూత్‌లెవల్ అధికారులతో పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ప్రచారాలు నిర్వహిస్తామని తహసిల్దార్ ఎస్.కె.హమీద్ తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాలతో శని, ఆదివారాల్లో బూత్‌లెవల్ అధికారులు పోలింగ్ కేంద్రాల వద్ద ముసాయిదా ఓటరు జాబితా, ఫారం 6,7,8 లతో ఉదయం నుండి సాయంత్రం వరకు దరఖాస్తులు స్వీకరించబడతాయని , ఓటర్లు వారి పేరు ఓటరు లిస్ట్‌లో ఉందో లేదో తెలుసుకోవచ్చన్నారు.

## ఒక్కరి నేత్రదానంతో ఇద్దరి అందులకు వెలుగు

**నెల్లూరు, నవంబర్ 8, ప్రభాతవార్త-వైద్యం :** తాను మరణించిన తరువాత కూడా ఇద్దరి అందులకు వెలుగును ప్రసాదించే గొప్పే పుణ్యకార్యం నేత్రదానమని- జిల్లా అంధత్వ నివారణ నేత్ర దానమోటివేటర్లు సునీల్‌బాబు, మాల్యాద్రి రమేష్‌లు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎన్‌ఐవీఆర్ నగర్- చేటకు తోట ప్రాంతానికి చెందిన బి.మస్తాన్‌రెడ్డి(84) వయోభారంతో ఇంటి వద్ద మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యుల అంగీకారంతో ఎల్వీ ప్రసాద్ ఐ ఆసుపత్రి టెక్నీషియన్ జి.సునీల్ మస్తాన్‌రెడ్డి కంటే కార్నియాలను సేకరించారు. ఈ సందర్భంగా నేత్రదానం చేసిన మస్తాన్‌రెడ్డి కుటుంబ సభ్యులను అభినందించారు. నేత్రదాన సర్టిఫికేట్లను అందించారు. మరణానంతరం నేత్రదానం చేయదలచిన వారు సునీల్ 395958811, బాలరాజు 9317111088 అను నెంబర్లను సంప్రదించాలని కోరారు.



## కేంద్ర రాష్ట్ర వాగ్దానాలు వెంటనే అమలు చేయాలి

**విడవలూరు, నవంబర్ 8, ప్రభాతవార్త :** కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో చెప్పిన వాగ్దానాలు వెంటనే అమలు చేయాలని మండల సిపిఎం పార్టీ నాయకులు తుళ్లూరు గోపాల్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వాగ్దానాలు చెప్పి ఐదేళ్లు అవుతున్న ఇప్పటివరకు నిరుద్యోగ భృతి కల్పించకపోవడం రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు అవుతున్న ఎన్నికల్లో వాగ్దానాలు రైతులకు విద్యుత్ ట్రూ వాప్ చార్జీలు తగ్గించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్న అడుగుజాడల్లోనే ఈ ప్రభుత్వం అదే బాటలోనే నడుస్తున్నది ఇది సరైన విధానం కాదు రాష్ట్ర ప్రజలకు చెప్పిన వాగ్దానాలు చేయకపోతే ఈనెల 14 తేదీన ప్రజా పోరు కార్యక్రమ ధర్నాలు మండల తాసిల్దార్, కలెక్టరేట్లో వద్ద నిరసనలు చేయడం జరుగుతుందని తెలిపారు. అంతకు ముందు సిపిఎం పార్టీ కార్యాలయం నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు నిరసనలు చేస్తూ రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాల అమలకై బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి



**బుచ్చి నవంబర్ 8 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ముస్లీం మైనార్టీల అభివృ ద్ధికి ఎన్నికల హామిలలో భాగంగా కూటమి ప్రభుత్వం చెప్పిన హామిల ను అమలు చేసేందుకు తగినన్ని నిధులు బడ్జెట్‌లో కేటాయించాలని ఆవాజ్ బుచ్చిరెడ్డిపాళెం మండల కమిటి డిప్యూటి తహసిల్దా రుకి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ మాట్లాడుతు ఎన్నికల హామిలలో భాగంగా ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మరియు కూటమి నాయకులు ముస్లీం మైనార్టీల అభివృద్ధి కొరకు విదేశి విద్య, దులహాన్ పథకం లక్షరూపాయాలు, వరకు అమలు, ఐదు లక్షల వరకు మైనార్టీ సబ్సిడి లోన్లు, ఇమామ్, మౌజనాలను ప్రతి నెల జీతాలు ఇవ్వడం వంటి హామిలు ఇంతవరకు అమలు కాలేదని బడ్జెట్‌లో వాటికి నిధులు కేటాయించాలని సంక్షేమపథకాలన్ని అమలు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే కేంద్రం ఏర్పాటు చేయనున్న వక్ఫ్ చట్ట సవరణకు వ్యతిరేఖంగా రాష్ట్ర శాసనసభలో కూడా తీర్మానం చేయాలని అప్పుడే రాష్ట్రంలో ఉన్న ముస్లీంలకు భరోసా ఇచ్చినట్టు ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో ఆవాజ్ జిల్లా ఉపాధ్యాక్షులు షేక్ జానీభాషా, బుచ్చిరెడ్డిపాళెం మండల అధ్యక్ష కార్యదర్శులు షేక్ జక్రియ, షేక్ మునీర్, సభ్యులు షరీఫ్, గౌస్‌భాషా, అల్లాబక్షు, షబ్బీర్, షపి, ఖాలీరసూల్, నాగూరుబాషా, నజీర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## నేడు కావలి పట్టణంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**కావలి, నవంబర్ 08 ప్రభాతవార్త :** కావలి పట్టణంలో శనివారం ఉదయం 8 గంటల నుంచి మద్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో కావలి ఎఇ వై.వసంతరావు తెలిపారు. ఉరుములతో కూడిన వర్షాల కారణంగా ప్రజలకు విద్యుత్ అంతరాయం కలుగకుండా చెట్ల కొమ్మలు వైర్లమీద పడకుండా ఉండేందుకు విద్యుత్ సరఫరాను నిలిపివేసి చెట్ల కొమ్మలను తొలగించడం జరుగుతుందన్నారు. అలాగే ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మత్తులు, సబ్‌స్టేషన్ల మెయిన్‌టెనెన్స్ కోసం విద్యుత్ సరఫరాను కొన్ని గంటలపాటు నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు గమనించి నీళ్లను, మిగతా కార్యక్రమాలను సమకూర్చుకోవాలని ఆయన కోరారు.

## ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించిన ఒంగోలు కిమ్స్ హాస్పిటల్



**కావలిరూరల్, నవంబర్ 8 ప్రభాతవార్త** వైద్యరంగంలో మెరుగైన వైద్యసేవలు అందిస్తూ ప్రకాశంజిల్లాలో వైద్యరంగంలో ప్రసిద్ధిగాంచిన ఒంగోలులోని కిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో కావలి రైల్వేస్టేషన్‌లో శుక్రవారం రైల్వే ఉద్యోగులకు , రిటైర్మెంట్ ఉద్యోగులకు ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ వైద్యశిబిరం నందు కంటికి సంబంధించిన, ఇసిజి, బి.పి, షుగర్ పరీక్షలు నిర్వహించి గుండె, కిడ్ని వ్యాధిగ్రస్తులు తగుసూచనలు, సలహాలు తెలియచేయడం జరిగింది. ఈ వైద్యశిబిరంనందు 210మందికి పైగా పేషెంట్లు పాల్గొనడం జరిగింది. 61మంది పేషెంట్లకు ఆరోగ్య సేవ ద్వారా ఇసిహెచ్‌యస్ ద్వారా మెరుగైన వైద్యసేవలు అందించడం జరుగుతుందని కిమ్స్ హాస్పిటల్ యాజమాన్యం తెలియచేయడం జరిగింది. ఈ వైద్యశిబిరంనందు డాక్టర్ కపిల్ కారీక్‌రెడ్డి,డాక్టర్ అశోక్‌కుమార్,డాక్టర్ ఐ.వెంకటేశ్వర్‌రెడ్డి,డాక్టర్ రామాంజనేయులు పాల్గొని వైద్యసేవలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైల్వే సిబ్బంది ఒంగోలు ఎసియస్ఇ వెంకటరమణారావు, యస్‌యంఆర్ కావలి అశోక్‌రెడ్డి, ఎఐటియంయు సెక్రటరి ఇమ్మానియోల్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపికైన రిషిత



**నెల్లూరు, నవంబర్ 8, ప్రభాతవార్త-వైద్యం** రాష్ట్రస్థాయి హాకీ పోటీలలో నెల్లూరు జట్టు తరుపున ఆడి జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థిని కే.రిషిత ఎంపికైందని మాదరాజు గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పద్మజా కుమారి, వ్యాయామ ఉపాధ్యాయురాలు సురేఖలు శుక్రవారం ప్రకటన తెలిపారు. రిషిత అండర్-17 జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల అభినందనలు తెలిపారు.ఈ బాలిక గత ఐదు సంవత్సరాలనుండి హాకీలో మంచి ప్రతిభను కనపరుస్తోందని వారు అన్నారు. జగనన్న జాతీయ స్థాయి హాకీ పోటీలలో తనదైన శైలిని ప్రదర్శించి రిషితమంచి పేరును గడించాలని వారు ఆకాంక్షిం చారు.

## రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనపర్చిన శ్రీచైతన్య జూనియర్ కళాశాల విద్యార్థి



**కావలిరూరల్, నవంబర్ 8 ప్రభాతవార్త** ఈ నెల 7వతేది పులివెందల వైయస్ఆర్ స్పోర్ట్స్ అకాడమినందు యస్‌జియఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో జరిగిన అండర్19 సాఫ్ట్ టెన్నిస్‌నందు పి.సాయితేజరెడ్డి పాల్గొని రాష్ట్రస్థాయిలో ద్వితీయస్థానం సాధించడం జరిగింది. ఈ సందర్భంగా శుక్రవారం కళాశాలలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ యస్ .వెంకయ్య, డైరక్టర్లు పివియస్ ప్రసాద్, యం.కొండయ్య, కళాశాల గౌరవ సలహాదారు నందనవనం మధుసూధనరావు, కళాశాల ప్రిన్సిపల్ టివి లుకోధర్, కళాశాల ఫిజికల్ డైరక్టర్ కె.వెంకటేశ్వర్లు పాల్గొని సాయితేజరెడ్డిని ఘనంగా అభినందించడం జరిగింది. అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కుంభాభిషేక మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే





**కావలి, నవంబర్ 8 ప్రభాతవార్త** కావలి పట్టణం జనతాపేటలోని శ్రీశ్రీశ్రీ సీతారామ చంద్ర దేవస్థానంలో నిర్వహించిన మహా కుంభాభిషేక వేడుకల్లో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి శుక్రవారం పాల్గొన్నారు. పూర్ణ కుంభంతో వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య ఎమ్మెల్యే దగుమాటికి స్వాగతం పలికారు. ఆయనను ఘనంగా సత్కరించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందరికి ఆరాధ్యుడు మన శ్రీరాముడని ఎమ్మెల్యే కొనియాడారు. కావలి నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే దగుమాటి దేవుడిని కోరారు. టిడిపి నేతలు, ఆలయ కమిటి నిర్వాహకులు పాల్గొన్నారు.

## రీ సర్వే తప్పులను సరిచేస్తాం స్ఫూర్తి రెడ్డి



**కొడవలూరు (విడవలూరు), నవంబర్ 8, ప్రభాతవార్త** మండలం బొడ్డు వారి పాలెం గ్రామ సచివాలయంలో రీ సర్వే గ్రామ సభ కార్యక్రమం తాసిల్దార్ స్ఫూర్తి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం రీసర్వే ప్రాజెక్టు పేరుతో చేపట్టిన గ్రామసభలో వచ్చిన భూ సమస్యలను పరిష్కారం కోసమే గ్రామ సభలు ఏర్పాటు చేశారు. రైతులు స్వచ్ఛందంగా భూ సమస్యలను తెలిపి తదుపరి పరిష్కారం జరుగుతుంది. రైతుల వద్ద అరుణ్ కుమార్ అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ శ్రీలత, ఆర్ ఐ సునీల్, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రజలకు బాధ్యతలు తెలిసేలా న్యాయసేవాధికారిక సంస్థలు పనిచేయాలి సీనియర్ సివిల్ జడ్జి యం.శోభ




**కావలి, నవంబర్ 8 ప్రభాతవార్త** రాజ్యాంగంలో ప్రజలకు ఉన్న హక్కులు, బాధ్యతలు ఎల్లవేళలా గుర్తుచేస్తూ వారిని చైతన్యం చేసేందుకు న్యాయసేవాధికారిక సంస్థలు పనిచేయాలని కావలి సీనియర్ సివిల్ జడ్జి యం.శోభ పిలుపునిచ్చారు. శుక్రవారం కావలి న్యాయస్థానంలో జరిగిన జాతీయ న్యాయసేవాదినోత్సవంలో ఆమె అద్యక్షత వహించి మాట్లాడారు. సమస్యలకు పరిష్కార దిశగా న్యాయ స్థానాలు పనిచేస్తున్నాయన్నారు. పేద, గొప్ప అనే తేడాలు లేకుండా న్యాయసేవలు అందిస్తున్నాయన్నారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఆర్.వరలక్ష్మి, స్పెషల్ మెజిస్ట్రేట్ పి.పరశురామ్, న్యాయవాదులు రోజ్‌దార్, కెన డి, సాయిప్రసాద్, లోక్‌అదాలత్ సభ్యులు యం.మాలకొండారెడ్డి, బార్ అసోసియేషన్ కార్యదర్శి జయప్రకాష్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కక్షిదారులు పాల్గొన్నారు.

## రైతుల కోసం గ్రామ సభ



**విడవలూరు, నవంబర్ 8, ప్రభాతవార్త** మండల కేంద్రంలో జరిగిన రి సర్వే గ్రామ సభ కార్యక్రమం శుక్రవారం గ్రామ సచివాలయంలో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఇన్చార్జి తాసిల్దార్ స్ఫూర్తి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామసభలో రైతులు తెలిపిన అభ్యంతరాలను, తప్పిదాలను, వచ్చిన అర్జీలను పూర్తిస్థాయిలో పరిశీలన చేసి రైతులకు శాశ్వత పరిష్కారం చేయడం జరుగుతుంది. రైతులు ఎవరు కూడా అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు. అనంతరం రైతుల అర్జీలను రీసర్వేయర్ డీటి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ మస్తాన్ భాష,ఆర్ ఐ అబ్దుల్ సలాం, వీఆర్వోలు బి.వెంకటలక్ష్మి, జి. దుర్గాప్రసాద్, టిడిపి మండల నాయకులుమండల పార్టీ అధ్యక్షులు చెముకుల శ్రీనివాసులు, పాశం శ్రీహరి రెడ్డి, బెజవాడ గోవర్ధన్ రెడ్డి, పొన్నలూరు పురంధర్ రెడ్డి, గ్రామ సర్వేయర్ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన దాసరి ప్రసాద్



**నెల్లూరు రూరల్, నవంబర్ 8, ప్రభాతవార్త** కోవురు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డికి తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యురాలిగా రెండవసారి ఎన్నికైన సందర్భంగా బిజెపి నెల్లూరు జిల్లా కన్వీనర్ ప్రముఖ న్యాయవాది దాసరి ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నెల్లూరు బాగుంట లేఔట్ లోని వి పి ఆర్ నివాసంలో పుష్పగుత్యం అందించి సన్మానించారు.

## ఆర్‌ఎస్‌ఆర్‌లో న్యూస్ లెటర్ ప్రారంభం



**బిట్రగుంట,నవంబర్8,ప్రభాతవార్త:**బోగోలు మండలం కడనూతలలోని ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యునికేషన్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ ఎలక్ట్రాన్ పేరుతో న్యూస్ లెటర్‌ని ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపాడున్యూస్ లెటర్ ద్వార వివిధ విభాలకు చెందిన పలు కార్యక్రమాలు,అవగాహన శిభిరాలు ప్లేస్‌మెంట్ వివరాలు సెమినార్‌లు,వర్క్‌షాపులు అందులోపొందుపరచి విద్యార్తులకు,యూనివర్సిటికి తెలియజేస్తామని ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపాడు,ఈకార్యక్రమంలో కళాశాల ఎఒ ఆర్‌వి రమణారెడ్డి,ఇసియి హెచ్‌ఒడి సునీల్‌రెడ్డితోపాటు వివిద విభాగాల అదిపతులు పాల్గొన్నారు.

## వెల్ఫేర్ కార్యదర్శులకు నైపుణ్య దర్శిని పై శిక్షణ




**నెల్లూరు కార్పొరేషన్,నవంబర్ 8,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నైపుణ్య దర్శిని(స్కిల్ సెన్సస్)ను ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్నట్లు కార్పొరేషన్ అదనపు కమిషనర్ వై.ఓ నందన్ తెలిపారు.ఇందులో భాగంగా శుక్రవారం నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో వున్నటువంటి వెల్ఫేర్ కార్యదర్శులకు నైపుణ్యం యాప్ పై శిక్షణా తరగతులను నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నందు నిర్వహించారు.




## వైభవంగా కార్తీక సోమవారం పూజలు



**కోవూరు, నవంబర్ 8 ప్రభాతవార్త** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో కార్తీక మాసంలో వచ్చే సోమవారం పర్వదినం సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథం సుబ్బరామయ్య ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక అభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుద్దీపాలతో వైభవంగా అలంకరించారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి మహిళా భక్తులు అధిక సంఖ్యలో వచ్చి కార్తీక దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పశు గణనకు రైతులు పూర్తిస్థాయిలో సహకరించాలి



**కోవూరు, నవంబర్ 8 ప్రభాతవార్త :** కోవూరు పశు సంవర్ధక శాఖ సబ్ డివిజన్ పరిధిలోని కోవూరు, విడవలూరు మండలాల్లో జరుగుతున్న పశుగణనకు ఆయా గ్రామాల్లోని పశు రైతులు పూర్తిస్థాయిలో సహకరించాలని పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య అన్నారు. కోవూరులోని పశు సంవర్ధక శాఖ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఐదేళ్లకు ఒకసారి నిర్వహించే ఈ పశు గణనను చేపట్టే ఎనిమిరేటర్లు పార దర్శకంగా నిర్వ హించేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు కూడా ఎని మిరేటర్లకు పూర్తి సమాచారం అందించాలన్నారు. వారి దగ్గర గేదెలు, ఆవులు, పశువులు, కోళ్లు, గొర్రెలు, మేకలతో పాటు ఇతరత్రా ఎటువంటి జంతువులు ఉ న్నా వారికి సమాచారం ఇవ్వాలన్నారు. ఈ గణన ఆధారంగానే కేంద్రం రాష్ట్ర ప్రజలతో పాటు పశు పోషకులకు పలు రాయితీలు మంజూరు అవుతాయ న్నా రు.దీనిని దృష్టిలో పెట్టుకుని రైతులు ఈ పశుగణనకు పూర్తిగాసహ కరించా లన్నారు.

## వేమిరెడ్డిని అభినందించిన దండి సతీష్



**కోవూరు,నవంబర్ 8 ప్రభాతవార్త** కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మం డలి సభ్య రాలుగా రెండవసారి ప్రమాణస్వీకారం చేసిన సందర్భాన్ని పురస్కరించుకుని ప్రముఖ కాంట్రాక్టర్ దండిసతీష్ సోమ వారం ఆమెను పుష్పగుచ్ఛంతో ప్రత్యేకంగాఅభి నందించారు.

## భగత్ సింగ్ కాలనీలో కార్డెన్ అండ్ సెర్చ్

### 15 ద్విచక్ర వాహనాలు స్వాధీనం



**నెల్లూరు క్రైమ్, నవంబర్ 8, ప్రభాతవార్త :** నవాబుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని భగత్ సింగ్ కాలనీలో శుక్రవారం తెల్ల వారుజామున కార్డన్ అండ్ సర్చ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఆదేశాల మేరకు



నగర డిఎస్పి శ్రీనివాసులు రెడ్డి పర్యవేక్షణలో నవాబ్ పేట సీఐ షేక్ అన్వర్ భాష ఆధ్వర్యంలో ఇద్దరు ఎస్సైలు 30 మంది పోలీస్ కానిస్టేబుళ్లు, స్పెషల్ పార్టీ పోలీసులతో కూడిన బృందం ఈ సెర్చ్ లో పాల్గొన్నారు. మొత్తం సుమారు 400 ఇళ్లను పోలీసులు జల్లెడ పట్టారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని 15 ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సామాన్య ప్రజలలో ధైర్యం నింపుతూ పోలీసు వ్యవస్థ పట్ల విశ్వాసం పెంచటానికి ఇటువంటి కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషనన్లు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, దొంగతనాల నివారణ, శాంతి భద్రతలను పరిరక్షణ, అసాంఘీక శక్తుల ఏరివేతే లక్ష్యంగా సెర్చ్ లు కొనసాగు తాయని తెలిపారు. ప్రత్యేక కార్యాచరణ ద్వారా జిల్లాలో హింసాత్మక చర్యలు అరికట్టే మాలికల్లో భాగంగా ఇటువంటి తనిఖీలు తరచూ జరుగుతాయని స్పష్టం చేశారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన, పోలీసు వారి హెచ్చరికలను అతిక్రమించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు నమోదు చేస్తామని ఎస్పీ హెచ్చరించారు. ఆపరేషన్ ముఖ్య ఉద్దేశ్యం పరారీలో ఉన్న నేరస్తులను గుర్తించి అదుపులోకి తీసుకోవడం, వెండి, బంగారు వంటి చోరీ సొత్తు, అనుమానంగా ఉన్న రికార్డులు లేని అన్నీ వస్తువులు, వాహనాలు, అక్రమ మద్యం, ఆయుధాలు, పేలుడు పదార్థాలు, మాదక ద్రవ్యాలు వాటివి గుర్తించి స్వాధీన పరుచుకోవడమని వివరించారు. శుక్రవారం తనిఖీల్లో భగత్ సింగ్ కాలనీ పరిధిలోని ప్రతి ఇంటిని పోలీసులు క్షుణ్ణంగా శోధించారు.

## అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోండి

**నెల్లూరు క్రైమ్ నవంబర్ 8 ప్రభాతవార్త:** మహిళా పాత్రికేయులను అవమానకరంగా మాట్లాడిన ప్రముఖ టీవీ ఛానల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఎడిటర్లపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మహిళా పాత్రికేయులు శుక్రవారం దిశ పోలీస్ స్టేషన్ సిఐ చింతం కృష్ణారెడ్డికి ఫిర్యాదు చేశారు. గురువారం నగరంలోని ఓ హోటల్లో జరిగిన తమ ఛానల్ రిపోర్టర్ల అంతర్గత సమావేశంలో మహిళా పాత్రికేయులను ఉద్దేశించి అసభ్యకరమైన పదజాలం ఉపయోగించారని, వారిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు.




## హైవే నుండి సిటీ రోడ్లను కలిపే జంక్షన్లు పరిశీలన : ఎడిసి నందన్



**నెల్లూరు కార్పొరేషన్,నవంబర్ 8,ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ యం.సూర్యతేజ సూచనల మేరకు నెల్లూరు నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ వై.ఓ.నందన్ జాతీయ రహదారి నుండి నెల్లూరు సిటీ లోనికి కలిసే అప్రోచ్ రోడ్ల జంక్షన్లను నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా,ట్రాఫిక్ పోలాస్,ఆర్డిఓ శాఖల సిబ్బందితో కలిసి పరిశీలించారు.ఇందులో భాగంగా నిబంధనలను అనుసరించి నిర్వహించవలసిన సెంట్రల్ లైటింగ్,సైన్ బోర్డులు యాక్సిడెంట్ ప్రోన్ ఏరియాస్,హైలైట్ హైమస్ట్ లైటింగ్,స్పీడ్ బ్రేకర్లు ,నిర్వహణ గురించి పరిశీలించారు.

## విపిఆర్ పౌండేషన్ ద్వారా విద్యార్ధలకు,ఉపాధ్యాయులకు,రైతులకు ప్రోత్సహకాలు : ఎమ్మెల్యే





**బుచ్చి నవంబర్ 8 ప్రభాతవార్త** విపిఆర్ పౌండేషన్ ద్వారా ఉత్తమ విద్యార్ధులకు ప్రోత్సహకాలు, ఉపాధ్యాయులకు ప్రోత్సహకాలు, రైతులకు ప్రోత్సహకాలు అని చెప్పి కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సర్వసభ్య సమావేశంలో ప్రకటించడంతో సభ్యులు హర్షధ్వానాలు చేశారు.బుచ్చిరెడ్డిపాళెం ఎంపిడిఒ కార్యాలయంలో మండలాధ్యక్షులు మన్నెపల్లి శ్రీనివాసులు అధ్యక్షతన సర్వసభ్యసమావేశం జరిగింది.ఈ సభకు ముఖ్య అతిథిగా కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పాల్గొన్నారు. ముందుగా ఎంపిడిఒ శ్రీహరి సభనుద్దేశించి నివేదిక చదివేరు.అనంతరం ఎంఇం దిలీప్‌కుమార్ మాట్లాడుతు మండలంలో బాలికల హైస్కూల్ విద్యార్దులు ఉత్తమ ఫలితాలు సాదించారని,అలాగే డిఎల్ఎన్ఆర్ స్కూల్,రేబాల,పెనుబల్లి స్కూల్ విద్యార్దులు కూడా మంచి ఫలితాలు సాధించారని తెలిపారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే విద్యార్దులకు చదువుతోపాటు సమాజం గురించి కూడా తెలియజేయాలని ఉపాధ్యాయుల్ని కోరారు. అలాగే మధ్యాహ్న బోజనం పిల్లలకి సంతృప్తి గా పెట్టాలని అన్నారు. ఉత్తమ ఫలితాలు సాదించిన విద్యార్దులకు,ప్రధానోపాధ్యాయులకు, సబెజ్జక్టు టీచర్లకు విపిఆర్ పౌండేషన్ ద్వారా ప్రోత్సహకాలు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. అనంతరం వ్యవసాయాధికారి సురేంద్రరెడ్డి నివేదిక చదివి వినిపించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు రైతులు దేశానికి వెన్నుముక వారు బాగుండాలని విపిఆర్ పౌండేషన్ ద్వారా ప్రోక్లేన్‌తో కాలువలు పూడిక తీయిస్తున్నామని చెప్పారు. అలాగే ముందుగా సాగునీరు విడుదల చేయడం జరిగిందని ఉత్తమ రైతులకు ఉగాదికి ప్రోత్సహక బహుమతి ఇవ్వనున్నట్లు తెలిపారు. మండలంలో వాటర్ ట్యాంకులన్ని శుభ్రం చేయాలని, చేతిపంపులు రిపేరు చేయించాలని ఆమె సూచించారు.గ్రామాలలో ఎట్టి పరిస్థితులలో త్రాగునీటి సమస్య రాకూడదని అన్నారు. పంచాయితీ సర్పంచ్‌లందరు రాజకీయాలు పక్కన బెట్టి పంచాయితీల అభివృద్దికి కృషి చేయాలని ఆమె సూచించారు

.అనంతరం ఎంపిటిసి చేవూరు వినయ్ నారా యణ పలు సమస్యలపైన ఆమె దృష్టికి తీసుకొని వచ్చారు. పెన్నా పొర్లుకట్టలు పరిశీలించాలని పెనుబల్లి ప్రజలకు భరోసా ఇవ్వాలని కోరారు.బుచ్చిసిహెచ్‌సిలో డాక్టర్లు రాత్రి సమయంలో అందుబాటులో ఉండడం లేదని చెప్పగా వెంటనే దానిని పరిశీలిస్తామని ఎమ్మెల్యే హామి ఇచ్చారు. సర్వసభ్య సమావేశంలో సర్వం హర్షధ్వానాలా మద్య సాగింది. అధికారులు, నాయకులు ఎమ్మెల్యే వేమిరెడ్డిప్రశాంతిరెడ్డిని శాలువ కప్పి మొక్కలు అందజేసి ఘనంగా సన్మానించారు. తిరు మల తిరుపతి దేవస్దానం ట్రస్టు బోర్డు మెంబర్‌గా ప్రమాణస్వీకారం చేసి మొట్ట మొదటగా బుచ్చికి వచ్చిన సందర్బంగా వారు ఎమ్మెల్యేని సన్మానించా రు. ఈకార్యక్రమంలో జడ్‌పిటిసి సూరాప్రదీపా, తహసిల్దారు అంబటి వెంకటేశ్వర్లు, ట్రాన్స్‌కో ఏడి సతీష్,ఎంఇఒ దీలీప్‌కుమార్,పంచాయితీరాజ్ ఏఇ గోపి, ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.అనంతరం అగ్రికల్చర్ ఏడి, ఏఇ నేతృత్వంలో రైతులకు భూసార పరీక్షల పత్రాలు అందజేశారు.ఈకార్యక్రమంలో పెన్నాడెల్టా ప్రాజక్టు మాజీ చైర్మన్ యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి,ఏటూరు శివరామకృష్ణారెడ్డి, మం డల పార్టీ అద్యక్షులు ఎం.వి శేషయ్య నాయకులు సూరా.శ్రీనివాసులురెడ్డి,వింజం రామానాయుడు, మైనార్టీనాయకురాలు షేక్.ఫర్వీనా,దుగ్గిశెట్టి హరినాద్, తాళ్ళ నరసింహస్వామి, దశరద్, వల్లూరు శ్రీనివాసులు, పలువురు టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.